ప్రజాశక్తి

Vol. 2, no. 6

(Feb. 17, 1943)

బెజవాడ, 1943

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 6

(Feb. 17, 1943)

Bejavāḍa, 1943

Record no. 683

8 పేజీలు : 0-1-6

PRAJASAKTI

Regd. No. M. 4486

:: సంపాదకవర్గం ::
మద్దుకూరి చంద్రశేఖరరావు
(సంపాదకుడు)
కంభంపాటి సత్యనారాయణ
పుచ్చలపల్లి సుందరయ్య
తుమ్మల వెంకటరామయ్య
చలసాని వాసుదేవరావు

ప్రజాశక్తి

అంతర్జాతీయ పార్టీగాం
భారత కమ్యూనిస్టుపార్టీ
ఆంధ్రకమిటీ పత్రిక

సంపుటి 2 | బుధవారం 17-2-43 బెజవాడ | సంచిక 6

★ గాంధీజీ - వైస్రాయి ఉత్తర ప్రత్యుత్తరాలు

గాంధీజీ 10వ తేదీని ఉపవాసం ప్రారంభించాడు. దీనికి ముందు 6 మాసాలుగా వైస్రాయితో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతూనే వున్నాడు.

గాంధీజీని, వర్కింగుకమిటీ సభ్యుల్ని, ప్రభుత్వం గత ఆగస్టు 9వ తేదీని అరెస్టుచేసి, పైగా ఆ అరెస్టుల వల్ల దేశంలో వ్యాపించిన విధ్వంసక చర్యలకు బాధ్యత కాంగ్రెసుదేనని నిందిస్తూ, ఒక ప్రకటన చేసింది. గాంధీజీ దీన్ని చదివాడు. ఆగస్టు 14వ తేదీని వైస్రాయికి ఒక జాబువ్రాశాడు.

మొదటి జాబు

అందులో యీ క్రింది అంశాలున్నాయి: ఇండియా ప్రభుత్వమే తప్పుకు కారకుడివి, దేశంలో ఏర్పడిన ప్రతిష్ఠంభనకు కారణమయింది. కాంగ్రెసు సమావేశం (ఆగస్టు 7, 8) ఆయిపోయినవెంటనే వైస్రాయికి తాను ఉత్తరం వ్రాద్దామని సంకల్పించుకున్నప్పుడు, అట్టి అవకాశాన్ని ప్రభుత్వం కాలదన్నింది. పుట్టిముంచి అట్లు నాయకులందరినీ అరెస్టు చేసింది. కాంగ్రెసు వాదులు దౌర్జన్య చర్యలకు సన్నాహాలు గావించు చున్నారనడం [illegible]. ఏ సమయంలోనూ దౌర్జన్యం [illegible] స్పష్టం చేయబడింది. కాంగ్రెసుకు అధికారం [illegible] కావాలని [illegible] వదులుతోందనడం [illegible]. ఎందువల్లనంటే, ఇండియాకు [illegible] ప్రకటించబడిన తక్షణం, ప్రభుత్వం [illegible] విడిచి తాత్కాలిక జాతీయ ప్రభుత్వ

మన రాజకీయాలు

[illegible] కాంగ్రెసుకూడా అట్టి యేర్పాటుకు సమ్మతించి తీరుతుందని స్పష్టం చేయబడింది. [illegible] నేడు గావించుకొనే హత్యలు చూస్తే, నా ప్రాణం గిలగిల కొట్టుకొంటూంది.

ప్రజల ద్వేషాగ్ని

ఈ జాబుకు తాను [illegible] వైస్రాయి [illegible]. సెప్టెంబరు 23వ గాంధీజీ మరొక ఉత్తరం వ్రాశాడు. అందులో యీ విధంగా వుంది. కాంగ్రెసు నాయకులందరినీ ఒకేసారి అరెస్టు చేయడంవల్ల ప్రజల ద్వేషాగ్ని మిన్నుముట్టింది. వారి ఆత్మనిగ్రహం నశించింది. దేశంలో నేడు జరిగే విధ్వంసానికంతకూ కారణం ప్రభుత్వమే. కనుక నాయకుల్ని విడుదలచేసి, నిర్బంధ చర్యలన్నిటినీ రద్దుపరచి, రాజీకి ప్రయత్నించడమే సరియైన మార్గం.

తప్పును గురించి ఒప్పించాలి

డిసెంబరు 31వ తేదీని గాంధీజీ వైస్రాయికి మరొక జాబు వ్రాశాడు. ప్రభుత్వ ప్రకటనలో తనను గురించి గావించబడిన ఆరోపణలన్నీ అబద్ధాలనీ, తాను చేసిన తప్పును గురించి ఒప్పించవలసిందనీ, అందుకు [illegible], తనకు కబురు పంపవలసిందనీ, లేదా ఒక [illegible] పంపవలసిందన్నాడు. అన్ని మార్గాలు మూసుకుపోయినట్లైతే, తరువాత [illegible] ప్రారంభిస్తానన్నాడు. కాని, వైస్రాయి మాత్రం ఎక్కడవుండనీ కాండ [illegible]. గాంధీజీకి కబురు చేయనూలేదు, ఎవరినీ పంపనూలేదు. పైగా యీ క్రింది విధంగా జవాబు వ్రాశాడు: గత ఆగస్టులో కాంగ్రెసు అవలంబించిన విధానమే దౌర్జన్యానికీ, హింసాకాండకు కారణం. గాంధీజీగాని, వర్కింగుకమిటీ సభ్యులుగాని, ఆ దౌర్జన్యాన్ని ఖండిస్తూ ఒక్క మాటకూడా చెప్పలేదు. ఫలితాలుమాత్రం నిర్దోషులైన అనేకమందిమీద పడ్డాయి. ఆగస్టులో అవలంబించిన కాంగ్రెసు విధానంతో గాంధీజీ సంబంధం తెంపుకున్నట్లయితే, తానుపునరాలోచిస్తాడట. స్పష్టమైన సూచనలేమైనా ఉంటే చేయవలసిందని అడిగాడు.

వర్కింగ్ కమిటీతో చేర్చాలి

జనవరి 19వ తారీఖున గాంధీజీ మళ్ళీ వ్రాశాడు. ఈ వుత్తర ప్రత్యుత్తరాలవల్ల ఫలితం శూన్యమయితే, దేశంలో నేడు జరిగే ఘటనలను తాను నిస్సహాయంగా చూస్తూ ఊరుకోవలసివస్తుందని విలపించాడు. అందులో స్పష్టమైన సూచనలేవీ తాను వ్యక్తిగతంగా చేయజాలననీ, వర్కింగ్ కమిటీ సభ్యులతో చేరిస్తే అది సాధ్యమౌతుందనీ వ్రాశాడు. ఆగస్టు 9 లగాయతు దేశంలో జరుగుతూన్న ఘటనలకు తానెంతో చింతిస్తున్నానన్నాడు. "…. అట్టి ఘటనలపైనా కెట్టి అధికారం లేనప్పుడు, వాటిని గురించి నేనెట్టి అభిప్రాయంవెల్లడింపజాలను. పైగా, ఆ ఘటనలు పక్షపాత దృష్టితో ప్రచురించబడినట్లున్నాయి. …. కాంగ్రెసు వాదు లెప్పుడు దౌర్జన్యంచేసినా, వాటిని నేను బహిరంగంగానూ, ఖచ్చితంగానూ, ఖండిస్తూ వచ్చాను. అనేకసార్లు ఉపవాసంకూడ చేశాను. కాని, అట్టి సందర్భాలన్నింటిలోను నాకు స్వేచ్ఛఉండేది."



కాబట్టి, తాను వ్యక్తిగతంగా ఏమైనా జేయాలంటే వైస్రాయి తన తప్పును గురించి ఒప్పించాలి. లేదా, కాంగ్రెసు సంస్థ తరపున తాను సూచనలేమైనా చేయాలంటే, వర్కింగ్ కమిటీ సభ్యులవద్దకు తీసుకువెళ్లాలి.

కుందేటికి మూడేకాళ్లు!

కాని, వైస్రాయి మాత్రం తాబట్టిన కుందేటికి మూడేకాళ్లని, బిగించుకొని కూర్చున్నాడు. దేశంలో వ్యాపించిన అరాచక చర్యలు, దౌర్జన్యాలు, గాంధీజీకి ఏ మాత్రం ఇష్టంలేదనే సంగతి యీ లేఖలవల్ల తెలుస్తూన్నప్పటికి, వైస్రాయి ఒక్క అడుగుకూడా ముందుకు వేయలేదు. గాంధీజీతో సంభాషించనూలేదు, వర్కింగ్ కమిటీ సభ్యులతో గాంధీజీని చేర్చనూలేదు. దౌర్జన్యానికి కారణం గాంధీజీ - కాంగ్రెసు లేనని తిరిగి తన పల్లవి ప్రారంభించాడు. కాంగ్రెసు అవలంబించిన విధానంతో గాంధీజీ సంబంధం తెంపుకొని, భవిష్యత్తుకు సరియైన హామీ యిచ్చినట్లయితే, మళ్ళా ఆలోచిస్తానని వైస్రాయి జవాబిచ్చాడు.

ఆహార సమస్య

జనవరి 29వ తారీకున గాంధీజీ తిరిగి వ్రాసిన లేఖలో యీ క్రింది విధంగా ఉంది: "అది (ఆగస్టులో ప్యాసైన కాంగ్రెసు తీర్మానం) ఫాసిజాన్ని, ఏరూపంలో ఉన్నదైనాసరే, స్పష్టంగా వ్యతిరేకిస్తుంది; యుద్ధ కృషికి దేశమంతట ప్రజలు తోడ్పడే పద్ధతిని యుద్ధానికి సహాయం చెయ్యాలని ఆ తీర్మానం చెబుతోంది. ఇందులో అక్షేపణ ఏమైనా ఉందా?" అట్టి పరిస్థితులలో, ఇండియా మంత్రి వంటి బాధ్యతగల వ్యక్తులు కాంగ్రెసుపైన, తనపైన, విసిరిన ఆరోపణలలో ఒక్కటీ రుజావుకు నిలబడదు. ప్రభుత్వమే మొదట నాయకుల్ని అరెస్టుచేసి దారుణమైన హింసాకాండను ప్రవేశపెట్టింది. ప్రజలందరినీ అవిధంగా పిచ్చెత్తించింది. దెబ్బకు మరొక దెబ్బ మాత్రమే కొట్టి సంతృప్తిపడలేదు దెబ్బకు 1000 దెబ్బలు కొట్టింది. ఇంతే కాకుండా, దేశంలో నేడు తాండవమాడే ఆహార పదార్థాలకరువు ప్రజల్ని పీల్చి పిప్పిచేస్తూంది. జాతీయప్రభుత్వం ఉంటే ఈసమస్యను జయప్రదంగా పరిష్కరించవచ్చు. ఈ పరిస్థితులలోతాను ఊరకకూర్చోవడం సరికాదు కనుక 21 రోజులు ఉపవాసం చేయవలసి వస్తోందని గాంధీజీ వ్రాశాడు.

రాజకీయ హింస

దీనికి వైస్రాయి 5-2-43న జవాబిచ్చాడు. అందులోని ముఖ్యాంశాలు యివి: దేశంలో జరిగే అల్లకల్లోలానికి బాధ్యులు కాంగ్రెసు - గాంధీ తప్ప మరొకరు కాదు. కాంగ్రెసు విధానం దౌర్జన్యానికి దారితీస్తుందని గాంధీజీకి తెలుసు. అయినప్పటికీ దానిమొదల ఉపేక్షాభావాన్ని ప్రదర్శించాడు. ఇందుకు కావలసినంత సాక్ష్యం ఉంది. కాంగ్రెసువాదులు విధ్వంసక చర్యల్ని ప్రోత్సహిస్తూ ఇచ్చిన రహస్యపుటుత్తరువులున్నాయి. అ. భా. కాంగ్రెసు కమిటీ పేరుతో వాటిని ప్రచారం చేశారు. పేరెన్నికగన్న కాంగ్రెసువాదులు దౌర్జన్య చర్యలలోను, హత్యలలోను పాల్గొన్నారు. ఇప్పుడు కూడా ఒక రహస్య కాంగ్రెసు సంస్థ పనిచేస్తూంది. అది బాంబు దురంతాలను ప్రోత్సహిస్తోంది. గాంధీజీ ఒక సులభమార్గం ద్వారా బయటపడాలని సంకల్పించుకున్నాడు. రాజకీయ కారణాలతో ఉపవాసం చేస్తే అది రాజకీయ హింస తప్ప మరొకటికాదు.

ఉపవాసం తప్ప మరొక మార్గం లేదు

తీవ్రమైన యీ ఆరోపణకు గాంధీజీ యీ క్రింది విధంగా జవాబిచ్చాడు. వైస్రాయి యొక్క ఆఖరు వాక్యాలు అనుకోని తలంపుగా కాగితంమీద పడియుండాలి. కాంగ్రెసు విధానం దౌర్జన్యానికి దారితీస్తుందని తనకు తెలుసుననడానికి కావలసినంత సాక్ష్యం ఎక్కడున్నదో చూపించకూడదా? పురుషుల్ని న్యాయ విచారణ చేయకుండా దోషులని నిందించడం భావ్యం కాదు. సందేహించడాని కవకాశం లేని రుజువులు కావాలి. పై ఆరోపణలన్నీ నిష్పక్షపాతమైన విచారణలో సటాపంచలు కావచ్చును. లేదా అభియోగించబడ్డవారు యీలోగా మరణించవచ్చు లేదా సజీవమై యున్నవారి సాక్ష్యం బయటికి రావడం సాధ్యం కాకపోవచ్చు. కాబట్టి, ఉపవాసంతప్ప మరొకమార్గం

కామ్రేడ్ కంభంపాటి సత్యనారాయణ

తనకు కనపడ్డంలేదు. అది రాజకీయ హింస కానే కాదు. న్యాయంకొరకు ఉన్నతోన్నతమైన న్యాయస్థానానికి గావించే విజ్ఞప్తి మాత్రమే.

తాత్కాలిక విడుదల

ఉపవాసం చేసేరోజులలో గాంధీజీని తాత్కాలికంగా విడుదలచేస్తామని ఇండియా ప్రభుత్వం ఫిబ్రవరి 7వ తారీఖున గాంధీజీకి తెలియపరచింది. పాపం, ప్రపంచం యెదుట తమ "ఉదారత్వా"న్ని గురించి డబ్బా వాయించుకుందామనుకున్నారు. కాని, గాంధీజీ యిందుకు నిరాకరించాడు. ఎట్టి షరతులు లేకుండా విడుదల చేస్తేనే ఉపవాసం చేయనన్నాడు. అప్పుడు దేశపరిస్థితుల్ని తాను పర్యాలోచించవలసి యుంటుందని తెలియజేశాడు. ప్రభుత్వం యీ సూచనను గ్రహించి యుండవలసింది. కాని, దానిలో రాజనీతిజ్ఞత లోపించింది. అందువల్ల గాంధీజీ జైలులోనే ఉపవాసం చేయవలసి వచ్చింది.

ఉపవాసవ్రతంలో మొదటివారం గడిచింది. మరో రెండువారాలు గడవాలి. యువద్భారతదేశంచే నాయకుడని పరిగణించబడుతూన్న గాంధీజీయొక్క ప్రాణాలను కాపాడేటందుకు దేశమంతటా, అన్ని పార్టీలవారు, ఆందోళన సల్పుతున్నారు. ఢిల్లీలో 20వ తేదీని సర్వపక్ష సమావేశం జరుగబోతూంది. దానికి సుమారు 150 మంది ప్రముఖులు ఆహ్వానించబడ్డారు. జిన్నాకు గూడా ఆహ్వానం పెళ్ళినట్లు తెలుస్తోంది. మునిలీగ్ నాయకత్వం ఈ అవకాశాన్ని జారవిడువక, ఇతరపార్టీలతో బాటు గాంధీజీయొక్క విడుదలను కోరవలసియుంది ముస్లింజాతుల స్వయంనిర్ణయ హక్కును పొందడానికి ఖచ్చితమార్గమిదే.

Microfilmed from photocopy

ఫ్యాక్టరీలో పని ఎంత ముఖ్యమో
చంటి బిడ్డకు పాలివ్వడం అంత ముఖ్యం

"బిడ్డకోసం తల్లి - తల్లి కోసం బిడ్డ" - అని సోవియట్ ప్రభుత్వం [illegible] చేసిన ఒక [illegible] దేశంలోని తల్లులను [illegible] గురించిన బాధ్యత అంతా తనదే [illegible] ప్రకటనలో స్పష్ట [illegible]

అన్ని [illegible] సంస్థో, [illegible] పూను [illegible]

ఎందువల్ల [illegible] సోవియట్ దేశంలో ప్రతి [illegible] బిడ్డలు [illegible] ఒక సంవత్సరంలో [illegible] కొత్త సంతతి [illegible] పుట్టుతున్నమాట. [illegible] గురించి శ్రద్ధ తీసు [illegible] కొంచెం చూద్దాం —

[illegible]

పుట్టక ముందే

[illegible] ఇంకా తల్లిగర్భంలో వుంటుండగానే సోవియట్ ప్రభుత్వం దానిని గురించి శ్రద్ధ తీసుకోవడం ప్రారంభిస్తుంది. గర్భవతిగావున్న స్త్రీ ఎప్పుడు [illegible] తగిన [illegible] ప్రసూతి వైద్య [illegible] యొక్క సహాయాన్ని ప్రభుత్వంనుండి కోరవచ్చును. ప్రతిగర్భవతిని [illegible] ఒక ప్రసూతి వైద్య [illegible] పరీక్షచేస్తారు. ఆమె ఆరోగ్యాన్ని [illegible] అన్ని జాగ్రత్తలు [illegible] తీసుకుంటాయి.

గర్భవతి ఎక్కువ రోజులు ఈ కేంద్రానికి [illegible] ప్రభుత్వసంస్థ ఆమెకోసం [illegible] ఆమెస్థితి, ఆరోగ్యం ఎలాగుందో [illegible] ఆమె ఆరోగ్యం సరిగా లేకపోయినా, [illegible] గర్భవతులకోసం ప్రత్యేకంగా [illegible] ఆరోగ్యాశ్రయానికో, విశ్రాంతి నిలయానికో పంపుతారు.

ప్రతి [illegible], ప్రతి పెద్ద ఫ్యాక్టరీకి ఒక ప్రసూతి [illegible] వుంది. [illegible] ఇలాంటి సౌకర్యాలు లేని ఏ చిన్న వూరులోనో, లేక పర్వతాల మీద వుండే పల్లెంలోనో ఉన్న గర్భవతి సంగతేమి [illegible] అలాంటి వారికి అవసరం వచ్చినప్పుడు ప్రసూతి [illegible] ఒక ప్రత్యేక [illegible] వస్తువి. కావలసిన పరికరాలతో వస్తారు.

మునుపటి [illegible] రష్యా రాజ్యం అంతటిలోను [illegible] ఆసుపత్రిల్లో మొత్తం 6824 మందికి మాత్రమే [illegible] వుండేది. అంటే అంత పెద్ద రాజ్యం [illegible] ఆరోగ్యకర పరిస్థితుల్లో బిడ్డను కనడానికి తగిన [illegible] లేకుండా చేశారన్నమాట. [illegible] ఆసుపత్రుల్లో

1,20,000 మందికి వసతివుంది. ఈ వసతి రోజు రోజుకూ పెరుగుతూంది.

ప్రభుత్వ సహాయం

సోవియట్ రాజ్యంలో ఎక్కడ బిడ్డ పుట్టినా సరే అది మహా పట్టణం కానీయండి, మారుమూల పల్లెటూరు కానీయండి, పుట్టేవేళకు ఒక డాక్టరు, ఒక నర్సు అక్కడ సిద్ధంగా వుండాలని సోవియట్ ప్రభుత్వ వుత్తరువు. ఆసుపత్రిలో ఒక శుభ్రమయిన తెల్లని పక్క సిద్ధంగా వుంచాలి, రాబోయే శిశువుకు.

ఇంత అట్టహాసంచేస్తారు. మరి దీనంతటికీ ఎంత

ప్రసవం తరువాత 28 రోజులు సెలవు వుంటుంది. ఈ సెలవు రోజులకుకూడా ఆమె మామూలు జీతం, పూర్తిగా ఇస్తారు. అపైని నెలకు మూడువందల రూబుల్సు అంతకులోపు జీతంగల స్త్రీలకు ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక సహాయం చేస్తుంది. ఇటువంటి వారికి ప్రసవ సమయంలో 45 రూబుల్సు, ఆ తరువాత తొమ్మిది నెలలవరకు, నెలకు పదేసి రూబుల్సు చొప్పున సోవియట్ ప్రభుత్వం ఇస్తుంది. (ఇదంతా ఆమెకు వచ్చే మామూలు జీతంకన్నా అదనంగా ఇచ్చేది.)



సోవియట్ యూనియన్‌లో బాలబాలికలకు శిక్షణ.

ఖర్చవుతుందో: ఈ ఆసుపత్రులకి, ఈ వైద్య సహాయానికి, సదుపాయాలకి ఆతల్లి ఎంతవదిలించుకోవాలో అంటారేమో.

మరేం గాభరా పడనక్కర్లేదు. ఈ సౌకర్యాలకు, ఈ ఏర్పాట్లకు, ఆతల్లి ఒక చిల్లిగవ్వయినా ఇవ్వనక్కర్లేదు. వైద్యునికిగాని, నర్సులకుగాని ఆమె ఏమీ ఇవ్వనక్కరలేదు. ఆమె ఏమీ ఇవ్వనక్కర్లేదు సరికదా; పైపెచ్చు సోవియట్ ప్రభుత్వమే ఆమెకు కొంత డబ్బు ఇస్తుంది.

ఎలాగో చూద్దాం—

ప్రతి గర్భవతికి, ప్రసవానికి ముందు 35 రోజులు,

సంతానం ఎక్కువైతే—

అంతేకాదు. ఎక్కువమంది బిడ్డలుగల తల్లులకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం ధనసహాయం చేస్తుంది. ఏ తల్లికయినా ఆరుగురు పిల్లలు పుట్టిన తరువాత ఏడవబిడ్డకలిగినట్లయితే, ప్రభుత్వంఆమెకు రెండువేల రూబుల్సు ఇస్తుంది. ఆ బిడ్డకు అయిదవ సంవత్సరం వచ్చేవరకు ప్రతి సంవత్సరం ప్రభుత్వం రెండేసి వేలు ఇస్తూనే వుంటుంది. ఆ తరువాత..... పుట్టే ప్రతి బిడ్డ విషయంలో ప్రభుత్వం ఈ విధంగానే సహాయం చేస్తుంటుంది. అంతమంది బిడ్డలను చక్కగా, ఆరో

గ్యవంతంగా పోషించకుంటూ రావటం అంటే ఎంత కష్టమో సోవియట్ ప్రభుత్వానికి తెలుసు అందుకే ఈ సహాయం. పదకొండవ శిశువు పుట్టినప్పుడు ప్రభుత్వం అయిదువేలు ఇస్తుంది. ఆ బిడ్డకు అయిదవ ఏడు వచ్చేవరకు సంవత్సరానికి మూడేసివేలు ఇస్తుంది. ఆ తరువాత పుట్టే ప్రతిబిడ్డ విషయంలోనూ అలాగే ఇస్తుంది.

ప్రత్యేక సదుపాయాలు

ఆ పైని సోవియట్ ప్రభుత్వం ఎంతో [illegible] చేసే ఏర్పాటులకు విలువకట్టడం అసాధ్యం.

మాటకు—

ఫ్యాక్టరీలో పనిచేసే స్త్రీలు గర్భవతులుగా [illegible] వ్వుడు రాత్రిపూట పనిచేయకూడదు. [illegible] చేస్తున్న పనికన్నా తేలికయిన పని [illegible] చంటిబిడ్డ తల్లులకు కూడా రాత్రి [illegible] ఉండకూడదు. బిడ్డకు పాలుపెట్టే వేళ [illegible] దంటే, తల్లి చేతిలో వున్న పనిని [illegible] పెట్టి బిడ్డదగ్గరకు వెళ్ళవచ్చు. పిల్లలకు పాలు పెట్టడం కోసం ఫ్యాక్టరీలో మంచి [illegible] గాలి వచ్చే విశాలమయిన గదులను [illegible] కించి వుంచుతారు. ఇలా పాలుపెట్టడానికి వెళ్ళిపోయినందుకు జీతంలో ఏమీ తగ్గించరు. తగ్గించడం పెద్దనేరం.

సోవియట్ ప్రభుత్వం దృష్టిలో, ఫ్యాక్టరీలోని పని దేశానికి, [illegible] ఎంత ముఖ్యమయినదో, బిడ్డకు పాలివ్వడంకూడా అంత ప్రధానమైనదే.

ఒక్క ఫ్యాక్టరీలలోనే కాకుండా [illegible] షన్లలోను, క్లబ్బుల్లోను, స్టోర్సు మొదలయిన చోట్లకూడా పాలివ్వడానికి ప్రత్యేక [illegible] లుంటాయి.

బిడ్డల ఆరోగ్యం

ఇక బిడ్డలు ఆరోగ్యంగా, పుష్టిగా పెరగడానికి సోవియట్ ప్రభుత్వం ఎంతో శ్రద్ధ తీసుకొంటుంది. ఈ విషయంలో శిశు ఆరోగ్య కేంద్రానిది [illegible] మైన పాత్ర. ఈ కేంద్రాలవారు తరచువచ్చి బిడ్డను చూచి, బరువు, పెరుగుదల, ఎలా వుందో చూచి పోతుంటారు. ఈ కేంద్రాలకు సంబంధించే పాలు మొదలయిన వాటిని సప్లయిచేసే సంస్థ వుంటుంది. ఇక్కడనుంచి తల్లులు పాలు తీసుకువెళ్తారు. తమ బిడ్డలకు తగిన ఆహారాలను గురించి సలహాకూడా తీసుకొంటుంటారు. ఆ ప్రక్కనే పిల్లలు ఆటలాడుకునే స్థలం వుంటుంది. ఆటలాడుతున్నంతసేపు దానికి సంబంధించినవారు బిడ్డలను జాగ్రత్తగా చూస్తూవుంటారు. ఇలాంటి ఆరోగ్య కేంద్రాలిప్పుడు సోవియట్‌లో 4,384 వున్నాయి.

ఇన్ని జాగ్రత్తలు తీసుకొంటున్నప్పటికీ ఏ బిడ్డకయినా జబ్బు చేసిందంటే, వెంటనే ప్రభుత్వం మంచి నిపుణులను పంపి చికిత్స చేయిస్తుంది. దీనికి కూడా తల్లి ఏమీ ఇవ్వనక్కరలేదు. సోవియట్ యూనియన్‌లో తల్లులు డబ్బిచ్చి తమ బిడ్డల ఆరోగ్యం కాపాడుకోవలసిన అగత్యంలేదు

ఇదీ సోవియట్ యూనియన్, తన భవిష్యత్తు ఆరోగ్యాన్ని కాపాడుకొంటున్న విధం.

— సోవియట్ యూనియన్ న్యూస్ నుండి

పుస్తక పరిచయం

"లెనిన్ జెండాక్రింద"

[విశ్వసాహిత్యమాల 26 వ ప్రచురణ. 30 పేజీలు. వెల మూడణాలు.]

కార్మిక విప్లవ నాయకుడు, "కమ్యూనిస్టుపార్టీ సోవియటు రాజ్యాంగ" నిర్మాత ఐన లెనిన్ 18 వ మరణ దినోత్సవం (1941 జనవరి 21) సందర్భంలో సోవియట్ నాయకుడు షెర్‌బకోవ్ (ఈపేరు పుస్తకంలోలేదు.) మాస్కో ప్రజలముందు ఇచ్చిన ఉపన్యాసానికి అనువాదం యీ పుస్తకం.

"ఆ రోజులు మాస్కోకేగావు, రష్యాకే చీకటి దినాలు." జర్మను ఫాసిస్టు మిలిటరీయంత్రం 7 నెలల క్రిందట సోవియట్ భూమిపై విరుచుకు పడింది. "అయిపోయింది. అయిపోయింది" అనుకున్న సోవియట్‌రష్యా నిలబడింది; వడుంబిగించింది; దెబ్బకాచుకొంది. పళ్లు బిగించింది దెబ్బకొడుతోంది. దీని రహస్యం? ఈ పుస్తకం చదువుతే గ్రాహ్య మవుతుంది.

లెనిన్ - స్టాలిన్ మహాశయుల దూరదృష్టి, సోవియట్ విప్లవాన్ని, 25 సం॥ల సోషలిస్టు పరిపాల్ని ప్రపంచ సామ్రాజ్యవాదులనుండి రక్షించుకో దానికి వీరేయే ముందు జాగ్రతలు తీసికుంది స్పష్టీకరించబడింది.

సోవియటు విజయాల రహస్యాన్ని షెర్‌బకోవ్ ఈ విధంగా తెలియజేశారు. "న్యాయంకోసం, స్వతంత్రంకోసం పోరాడుతున్నామనే చైతన్యమే ప్రజలకూ, సైన్యానికీ తరగనిబలాన్ని....ఇస్తోంది...." "మన ప్రజలూ సైన్యాలూ ఒకటే...." వివిధ ప్రజా వర్గ సామరస్యం, ఐక్యత యివే సోవియట్ సామ్రాజానికి రాతిపునాది."....

పుస్తకం చిన్నదైనా, ప్రతి వాక్యం, ప్రతిమాట ఎంతో విషయాన్ని తెలుపుతూంది. ఏవిధంగా నాజీ ఐర్మనీ తప్పకుండా ధ్వంసమవుతుందో తెల్సుకోవాలంటే ఈ పుస్తకాన్ని చదివితే తెలుస్తుంది

కృష్ణా జిల్లాలో
"స్వాతంత్ర్య వారోత్సవం"

కామ్రేడ్ కడియాల గోపాలరావు

భారత కమ్యూనిస్టుపార్టీ కృష్ణాజిల్లా కమిటీ ఆదేశానుసారం కృష్ణాజిల్లా అంతటా 20—1—43 మొదలు 26-1-43 వరకు స్వాతంత్ర్యవారం జరుపబడింది. జిల్లాలోని మారుమూలలలోనున్న గ్రామములకు కూడ స్వాతంత్ర్య సందేశము తీసికొనివెళ్లారు. ఈ వారంలోనే "లెనిన్ దినోత్సవము" జనవరి 21 వ తేదీన జరుపబడింది.

జిల్లాలోని 457 మంది పార్టీసభ్యులు, సహాయక సభ్యులకలసి 147 దళాలుగా యేర్పడి (ఇందులో 12 స్త్రీలవి) 600 గ్రామాల్లోను, 3 పట్టణాలలోను, 64563 మంది ప్రజలకు స్వాతంత్ర్య సందేశాన్ని అందచేసినారు. ఇందులో 28 వేలమంది రైతులు, 16 వేల మంది కూలీలు, 10 వేలమంది స్త్రీలు ఉన్నారు. [illegible] మంది ప్రజలు ధనధాన్యరూపేణా 2000 రూపాయలు కమ్యూనిస్టుపార్టీ నిధికి విరాళాలు యిచ్చి, పార్టీ యెడల తమకుగల గాఢాభిమానాన్ని వెల్లడిచేశారు.

ప్రచార పద్ధతులు

ప్రతితాలూకాలోను 3 లు లేక 4 లు చొప్పున కొన్ని దళాలుగా విభజించబడ్డారు. ప్రతి దళము రోజుకు ఒక గ్రామం చొప్పున వారంరోజులలో 6 గ్రామాల్లో ప్రచారము చేశారు. ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడం, వీధిమూలల సమావేశాలు జరుపుట, వీలైనచోట్ల బహిరంగసభలు పెట్టుట మొదలైన పద్ధతులతో ప్రచారం కొనసాగించారు. నాటకాలు, బుర్రకథలు అక్కడక్కడ ప్రాధాన్యత వహించాయి. ఎన్నడూ యే రాజకీయ వాదులూ, ప్రవేశించని గ్రామాల్లో ప్రవేశించారు. కూలివాండ్లలో యింత విరివిగా యిదివరకెన్నడు ప్రచారం జరిగియుండలేదు. 26 వ తేదీని స్వతంత్ర దినోత్సవ సందర్భంలో, నేడు దేశాన్నెదుర్కొన్న క్లిష్టపరిస్థితులనుగూర్చి తెలియచేసి, ఆహారసమస్యను పరిష్కరించడానికి, జాతీయనాయకులను విడుదల చేయించడానికి, జాతీయ ప్రభుత్వాన్ని గుంజుకోడానికి.

ప్రజాఐక్యత, రాజకీయ పార్టీల ఐక్యత సాధించాలనీ, అందుకొరకు కమ్యూనిస్టుపార్టీ చేస్తున్న కృషినిగూర్చి, తెలియచెప్పి యీ సంవత్సరం స్వతంత్రదినోత్సవమునాడు ఐక్యతను సాధించుటకై స్వాతంత్ర్య ప్రతిజ్ఞను తీసికోవాలని యింటింటికి తిరిగి ప్రజలకు వివరించి చెప్పారు.

కమ్యూనిస్టుపార్టీ ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నది.

ఈ ప్రచారంలో కూలీలు, బీదరైతులు, స్త్రీలు కూడ అతి ఉత్సాహంతో ముందుకువచ్చి తమకు ఉన్న కొద్ది దానిలో విరాళాలు యిచ్చారు జొన్నలు బియ్యం మొదలైన ధాన్యం పార్టీకి వసూలు అయాయి. ఈ క్రింది ఉదాహరణవల్ల కమ్యూనిస్టుపార్టీ తమపార్టీయని ప్రజలు, ముఖ్యంగా బీదప్రజలు, భావిస్తున్న సంగతి విదితమవుతుంది.

నందిగామ తాలూకాలో చెవిటికల్లు గ్రామ లో 70 మంది కూలీలు 70 గిద్దల జొన్నగింజలను పార్టీకి ప్రేమ పూర్వకంగా యిచ్చారు. ఇదూరు వీరమ్మ అనే 80 ఏండ్ల వృద్ధు 4 అణాలు పార్టీకి చందా యిచ్చింది.

పెనమకూరులో 47 మంది కూలీలు కలసి అరబస్తా ధాన్యం యిచ్చారు.

8 మంది పిల్లలుగల ఒక యెలిమెంటరీ స్కూలు మాష్టరు కమ్యూనిస్టుపార్టీ పాలసీ అంతావిని, "దరిద్రం మినహా నాకేమీలేదు, మీ ప్రయత్నం జయప్రద మౌతుంది." అని ఒక కానీ హృదయపూర్వకంగా యిచ్చి, ప్రచారానికి వెళ్లిన కామ్రేడ్సును ఆశీర్వదించారు.

[illegible] గ్రామంలో 109 మంది కలసి రు 4-6-9 లు యిచ్చారు.

[illegible] ఒక కూలీ స్త్రీ కమ్యూనిస్టుపార్టీని గురించి చెప్పిన తరువాత, తాను నిరుపేదరాలనీ తన వద్ద అప్పుడే కొంకిన ఒక పైసాతప్ప యింకేమీలేదనీ, అంతకంటె యెక్కువ తాను యివ్వలేకపోయేనంటూ ఆ పైస యిచ్చింది.

ఆ గ్రామంలోనే 80 మంది కూలీలు స్వతంత్ర వారోత్సవాన్ని గురించి, కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమాన్ని గురించి వివరించి చెప్పిన మీదట, యికనుండి తమ కష్టాలను కమ్యూనిస్టుపార్టీ సహాయంతో తీర్చుకొనుటకు ప్రయత్నిస్తామన్నారు. 8 గురు 9 పైసలు యిచ్చి, ముందుగా తెలియకపోవుటచే అంతకంటే యెక్కువ యివ్వలేక పోయినందుకు విచారాన్ని తెలిపారు.

భవానీపురంలో ఒకకూలి ఆరోజుకూలితో గింజలు కొనగా మిగిలిన 9 పైసలు పార్టీకియిస్తూ "అయ్యో మీ పార్టీకి యెంతవున్నా యిచ్చేవాడి"నని చెప్పాడు.

దివి తాలూకాలో హరిపురం అనే గ్రామంలో ఇద్దరు మహమ్మదీయ స్త్రీలు, జపాను ప్రమాదము, దేశ రక్షణ, జాతీయ ప్రభుత్వం, ఆహారసమస్య పరిష్కార మార్గము, హిందూ ముస్లిం ఐక్యతను గురించి చెప్పగా "మనం అంతా ఒకటి అయితే ఎవరూ యేమీ చేయలేరు. మీరంతా మంచిపని చేస్తున్నా" రని పొగిడారు. ఒకామె తన యింట్లోవున్న మానెడు ధాన్యం యిచ్చింది. రెండవ ఆమె ఒకనూలు చిలపయిస్తూ, యింకో కొందరిచే 3 మానికల బియ్యం యిప్పించింది.

దివి తాలూకాలో యింకొక గ్రామంలో ఒక స్త్రీ "మీరు చెప్పేది నిజం, మీరు దేశంకొరకు పాటుపడుతున్నారు, మీపార్టీ ఒక్కటే యీ రోజు దేశంకొరకు పాటుపడుతోంది" అని ఆమె యింటిచుట్టు [illegible] వారితో చెప్పి పార్టీఫండు యిప్పించింది.

ఒక గ్రామంలో ఒక కాంగ్రెసువాది కమ్యూనిస్టుల పాలసీ విని, విధ్వంసక చర్యలు స్వాతంత్ర్యమునకు దారితీయవని నమ్మి, ప్రచారంలో పాల్గొన్నాడు. ఒక పేదరైతు తాను కూడుగా యితర [illegible] వెళ్ళి కమ్యూనిస్టుల కృషిని తెలియ చెప్పాడు. దివి తాలూకాలో ఒక ముసలమ్మ స్త్రీ దళంతో [illegible] ప్రచారం చేసింది, 6 రూపాయలు పార్టీఫండుయిచ్చి, తనకు అవకాశమున్నప్పుడల్లా పార్టీఫండు యిస్తానని వాగ్దానం గావించింది.

ఈ విధంగా కమ్యూనిస్టుపార్టీ ప్రజాసామాన్యంలో ప్రవేశించి, ప్రజా విశ్వాసాన్ని చూరగొన్నట్లు ఉదాహరణలున్నాయి.

ప్రచార ఫలితాలు

(1) మారుమూలలనున్న గ్రామాలలోకూడ రాజకీయ ప్రచారం జరిగింది స్వాతంత్ర్య పిపాస ప్రజలలో కలిగింది. (2) ఆహారసమస్యను యేదో ఒక విధంగా పరిష్కరించుకోవాలనే భావం ప్రజా సామాన్యంలోవుంది. అందుకొరకు ఏ పని చేయుటకైనా ప్రజలు సిద్ధముగా నున్నారు వారినందరిని ఐక్యపరచి ఆహారసమస్యను పరిష్కరించవలసిన బాధ్యత దేశభక్తులందరిపైనవుంది (3) విధ్వంసకచర్యలు స్వాతంత్ర్యానికి మార్గము కావని, ప్రభుత్వ నిరంకుశ విధానానికి మాత్రమే దారితీయుననే భావం ప్రజలలో వ్యాపిస్తోంది. ఐక్యతా ప్రచార ప్రాముఖ్యతను రోజురోజుకూ గుర్తిస్తున్నారు. ముస్లిం ప్రజలలోకూడ కాంగ్రెసు - లీగు ఐక్యమవాలనే భావం పెంపొందుతోంది.

స్టాలిన్ చిత్రానికి రు. 10,000!

కృష్ణాజిల్లా పార్టీ విస్తృత సమావేశం

భారత కమ్యూనిస్టుపార్టీశాఖ, కృష్ణాజిల్లా కమిటీ విస్తృత ప్లీనం సమావేశం యీ నెల 5 వ తేదీన ప్రారంభమై, 9 వ తేదీవరకు జరిగింది. వివిధ తాలూకాలనుండి, పట్టణాలనుండి ఆహ్వానింపబడిన ప్రతినిధులు, జిల్లా కమిటీ స్టాఫ్ సభ్యులు మొత్తం 33 గురు హాజరయారు.

జాతీయసంక్షోభం ప్రారంభమైననాటినుండి క్రిందటి "లెనిన్ దినోత్సవం" (జనవరి 21) వరకు పార్టీ నిర్మాణాన్ని గురించి, వివిధ ప్రజా రంగాలలో గావించిన కృషిని గురించి, సమీక్ష చేసుకోవడం; రాష్ట్ర ప్లీనం కృష్ణా జిల్లాకు నిర్ణయించిన "మేడే" (మే 1) కోటా [illegible] చేయడానికొక కార్యక్రమాన్ని నిర్ణయించడం — ప్లీనంయొక్క ఉద్దేశాలు.

ప్రారంభోపన్యాసం

రాష్ట్ర కమిటీ సభ్యుడైన కామ్రేడ్ [illegible] తన ప్రారంభోపన్యాసంలో యీ క్రింది విధంగా ఉపన్యసించారు: ఆగష్టు 9 వ తేదీని ప్రారంభమైన జాతీయ సంక్షోభంలో కాంగ్రెసువాదులు కమ్యూనిస్టు పాలసీని గురించి ఎన్ని నిందలు ఆరోపించినా, పార్టీ సభ్యులు [illegible] వారి నెదుర్కొంటూ కార్య రంగంలో పార్టీ పాలసీ యొక్క విజాయితీని రుజువు చేస్తున్నారు. [illegible] పార్టీ సభ్యులు స్ఫూర్తిమైన పార్టీ చైతన్యంతో

తమ ఆస్తుల్ని అమ్మి, ఆర్థికంగా పార్టీని బలపరుస్తున్నందుకు అభినందించవలసి యుంది. కొందరు పార్టీ సభ్యులు తమ ఆస్థులన్నింటినీ త్యాగంచేసి, హోల్‌టైమర్సుగా (నిత్యము పార్టీ పనిలో నిమగ్నులయే వారు) పార్టీ ఇచ్చే అలవెన్సుమీద పనిచేయడం పార్టీ చరిత్రలో ఒక నూతనఘట్టం. నేడు జిల్లా మొత్త మీద 173 గురు హోల్‌టైమర్సు, వారిలో 77 గురు పార్టీ అలవెన్సుపై పని చేస్తున్నవారు వున్నారు మొదట లెనిన్ డే పార్టీ నిధికి కృష్ణాజిల్లా రు 15000 వాగ్దానం చేసి, అక్టోబరులో రు 30000 కోటా తీసుకొంది. ఇప్పటికి సుమారు రు 26000 వసూలుచేయడం ఆదర్శ కృషి.

ఈ జిల్లాలో మనది ప్రధానమైన రాజకీయ పార్టీ. మన పార్టీ నాయకత్వాన వివిధ ప్రజా సంస్థలు పెంపొందుతున్నాయి. ప్రాథమిక రైతు సంఘాలను 25 వేల సభ్యులతో 600 గ్రామాలలో నిర్మించారు. 2500 సభ్యులు గల బలమైన మహిళా వుద్యమాన్ని నిర్మించారు. వ్యవసాయ కూలీ సంఘ సభ్యత్వం మూడురెట్లు పెరిగింది యువజన సంఘాలలో 10000 మంది సభ్యులున్నారు. రాష్ట్రంలో వున్న ప్రజాశక్తి చందాదార్లలో సగంమంది కృష్ణాజిల్లాలోనేవున్నారు. ఇవన్నీ మన పార్టీ విజయాలకు ఉదాహరణలు పార్టీలోవున్న కొన్ని లోపాలను గురించికూడా కామ్రేడ్

చంద్రంచెప్పి, వాటిని ఏలా సరిదిద్దుకోవాలో సూచనలిచ్చారు. ఈ క్రింది వాక్యాలతో ఉపన్యాసాన్ని ముగించారు "జపాను దండయాత్ర మన దేశానికింకా రాలేదను ఉపేక్షాభావం పనికిరాదు ఎందువల్లనంటే, దండయాత్రవల్ల సంభవించే దారుణమైన ఆర్థిక పరిస్థితులన్నీ నేడు మన దేశంలో ఏర్పడ్డాయి ఆహార సమస్య నేడు మన ప్రజలందరినీ పీడిస్తున్న ప్రధాన సమస్య. దానిని పరిష్కరించడానికి మన శక్తినంతటినీ కేంద్రీకరించి పనిచేయాలి. ప్రజలందర్నీ ఈ సమస్యపై సమీకరించడానికి యీ రోజున చక్కని అవకాశాలున్నాయి. దీని ద్వారా మనం సర్వతోముఖమైన జాతీయైక్యతను నిర్మించ గలుగుతాం."

తీర్మానాలు

మొదటి నాలుగు రోజులు ఆహార సమస్య, ప్రజా రక్షణ దళాలు, విద్యార్థి వుద్యమం, రైతు వుద్యమం, కార్మిక వుద్యమం, మొదలైన సమస్యలపై రాష్ట్ర ప్లీనం గావించిన తీర్మానాలను ఎలా అమలుపరచాలో నిర్ణయాలు తీసుకున్నారు. ఉరిశిక్ష విధించబడిన కయ్యూరు కామ్రేడ్సుకు విప్లవాభి వందనాలను అందజేశారు. ఆఖరు రోజున వివిధతాలూకాల ప్రతినిధులు వుత్సాహంతో మేడే కోటా లను పంచుకున్నారు.

సోషలిస్టు పోటీ

జిల్లా కమిటీకి బహూకరించ బడిన ఒక సిగరెట్టు కేసును దివి తాలూకా ప్రతినిధులు రు 250 లకు పాడి గెలుపొందారు. గన్నవరం తాలూకా కమిటీ స్టాలిన్ చిత్రాన్ని 10,000 రూపాయలకు, ఒక క్రిమెన్సు ఎర్ర జెండా చిహ్నాన్ని 150 రు॥ కు పాడి గెలుపొందారు. తరువాత జిల్లా కమిటీ తరపున కామ్రేడ్ కడియాల గోపాలరావు వివిధ తాలూకా కమిటీలు వివిధ రంగాలలో చేసిన వుత్తమ కృషికి ఎర్ర జెండాల నిచ్చి బహూకరించారు.

అరాచకచర్యలు నిష్ప్రయోజనం: కాంగ్రెసు శాసనసభా సభ్యుని
విజ్ఞప్తి

కాంగ్రెసు పేరిట దేశంలో జరుగుతున్న అరాచక చర్యలకు నేను చాలచింతిల్లుతున్నాను. వీటివల్ల మనకు స్వాతంత్ర్యం రాకపోవటమే కాకుండా, మన దేశరక్షణకుకూడా అవకాశం లేకుండా పోతుంది.

ప్రస్తుతం బ్రిటిషు ప్రభుత్వంయొక్క బలం మనదేశంలోని అనైక్యతయేనని నా దృఢ విశ్వాసం.

మన ఆహారసమస్య దగ్గరనుండి దేశరక్షణ వరకూ, బ్రిటీషు ప్రభుత్వం పరిష్కరించ లేకుండా ఉంది. కాన మన దేశరక్షణకూ, స్వాతంత్ర్యానికీ జాతీయ ప్రభుత్వం కావాలి. కాబట్టి జాతీయైక్యతకు, కాంగ్రెసు - లీగు ఐక్యతకు, మన నాయకుల విడుదల చాల అవసరం. దీనికై ప్రజలందరూ ఐక్యకంఠంతో ప్రభుత్వముపై వత్తిడి తీసుకురావాలి.

విజయనగరం (సం) సాకేటి గురువులు
2-2-43. యం. యల్. ఏ.

బెజవాడలో చౌకడిపోలు

"చల్లగుండు నాయనా!

కామ్రేడ్ టి. వెంకటేశ్వరరావు

"స్వామీ! మీ కడుపు చల్లగుండ! ఎంత [illegible] దొరక్క కడుపుల [illegible] మీ దయవల్ల నాలుగు [illegible] నాయనా!

[illegible] చౌకడిపోలవద్ద గుంపులు [illegible] ప్రజలో [illegible] కమ్యూనిస్టు వాలంటీర్లను గురించి.

బెజవాడలో చౌకడిపోలు పెట్టి మూడు నెలలయింది. [illegible] ఏం ప్రయోజనం [illegible] గింజలు [illegible]

[illegible] తిండిలేక మాడిపోతున్న [illegible] సాయం చేయటంకోసం. బెజవాడ సిటీ కమ్యూనిస్టు కమిటీ తరఫున కొంతమంది వాలంటీర్లు (స్త్రీలు, పురుషులు కూడా) కార్యరంగంలో [illegible]

[illegible] పూర్వం

ఉదయం [illegible] గంటలనుండి 11 గంటల వరకు [illegible] గంటల [illegible] బియ్యమమ్మేవారు. తెల్లవారక ముందునుంచే వందలాది జనం డిపోలవద్ద మూగుతుండేవారు. తెంగుతంగా అంటూ, ఏ పదిగంటలకో గుమాస్తాలు దిగేవారు. ప్రతి గుమాస్తా దగ్గరా రబ్బరు [illegible] జనాన్ని బండ [illegible] బాదుతుండేవారు.

[illegible] పిల్లలిచ్చే [illegible] తక్కువగా ఇవ్వటం. [illegible] మోసాలున్న [illegible] జరుగుతుండేవి. ఎంతమంది జనం [illegible] గింజగిలాడుతున్నా సరే, బియ్యం స్టాకులో [illegible] డిపోలు మూసి వేసేవారు. జనసమ్మ [illegible] కావి సైంబులసంగతి [illegible] మూగి, నెట్టుకుంటున్న జనంపైంది కొట్టుండేవారు. ఇచ్చగాలకోసం తమ యిష్టులకి అందరి కంటే ముందు బియ్యం యిప్పించడం పరిపాటైంది. [illegible] ఏ డిపోవద్దమూసినా, దెబ్బలుతగిలో, [illegible] గింజలు దొరక్క బిక్కముఖాలు [illegible]

ఫిబ్రవరి నాలుగో తారీఖు తర్వాత

కమ్యూనిస్టు వాలంటీర్లు కార్యరంగంలోకి దూకారు. [illegible] పరిస్థితులన్నీ తారుమారైపోయాయి. జనం [illegible] డిపోలవద్ద వాలంటీర్లు రెడీగా [illegible] వచ్చినవాళ్లందరినీ వరుసగా [illegible] నిలబెడుతున్నారు. దీనిమూలంగా తక్కువ [illegible] ఎక్కువమందికి ఎక్కువ బియ్యాన్ని కొలి [illegible] లైనులో నిలబడకుండా తలదిరు [illegible] నెట్టుకుపోయే రకాన్నీ, [illegible] [illegible] దూరే రకాన్నీ, వాలంటీర్లు ప్రజల ముందు [illegible] వాళ్ళ ప్రవర్తనలను [illegible] చేస్తున్నారు. ప్రతిరోజూ పదిహేనువేలమంది ప్రజలకు బియ్యం అందుతున్నాయి. తోపిడ్లూ, తొక్కిసలాటలు ఆగిపోయాయి. ఘోరమైన బెత్తాల పెత్తనం ఎగిరిపోయింది.

గుమాస్తాలు దారికొచ్చారు

ఎప్పుడైతే వాలంటీర్లు గుంపుల్నిపద్ధతిగా అర్డరులో [illegible] గుమాస్తాల [illegible] తప్పించికాదు [illegible] తక్కువ [illegible] మానేశారు. [illegible] దక్కదనుకున్నారు. రబ్బరుబెత్తాలు [illegible]

[illegible] కూలిపోకూడదని సమయం [illegible] గుమాస్తాల [illegible] లేకపోలేదు. అలాంటివాళ్ళ దుర్బుద్ధుల్ని [illegible] ప్రజలచేతే బుద్ధిచెప్పిస్తున్నారు.

బియ్యం అయిపోయాయనే సాకులేదు

లోగడమాదిరిగా "బియ్యం అయిపోయినై" అంటూ డిపోలు మూయటంలేదు. బియ్యం అయిపోతున్నా యని తెలిస్తే చాలు, వాలంటీర్లు కమిటీమెంబర్ల దగ్గరకు పరుగెత్తికెళ్ళి మళ్ళీ బియ్యం సప్లయి చేయించుతున్నారు. ఫిబ్రవరి నాల్గో తారీఖునాడు అమావాస్య అయింది. ఆరోజున ఒక డిపోకు బియ్యం రాలేదు. జనమంతా మరోడిపోదగ్గరకు ఆదరా బాదరా పరుగెత్తుకొచ్చారు. ఆ డిపోలోనూడ చాలినన్ని బియ్యంలేవు. డి.స్. సూపర్వైజరు అక్కడే వున్నారు. ముసలివాళ్లు లేరన్నారు. "బియ్యం కావాలి. ఇక్కడున్న బియ్యం సరిపోవు. అమావాస్యకు ఆకలిమంటలు ఆగవు మేమే ఇళ్లల్లో వేస్తాంపద" మని వాలంటీర్లు పదిబస్తాలు బియ్యం తెప్పించారు. రాత్రి ఏడున్నర గంటలదాకా వుండి వచ్చిన వాళ్ళందరికీ బియ్యం యిప్పించారు.

ప్రజల ఆశ్చర్యం

ఇంత చక్కటి యేర్పాట్లు జరుగుతాయని కలలోనైనా అనుకోని బెజవాడ ప్రజలు కమ్యూనిస్టు వాలంటీర్ల కృషినిచూసి విస్మయపడుతున్నారు. ఎంతోమంది తమ సంతోషం వెలిబుచ్చుతున్నారు.

యీ కార్యక్రమం చూస్తుంటే పోలీసులకుకూడా ఆశ్చర్యం వేస్తోంది. "మూపాటుముఖాలు మూడు నెలలనుండి చేస్తున్నా యీ మాత్రంచేత కాలేదండి ఎంత బాగుందండి" అంటూ వాలంటీర్ల కృషిని కొనియాడుతున్నారు. కమ్యూనిస్టుల కార్యదీక్షను చూచి కమిటీ సభ్యులుకూడా డిపోలను చక్కగా నడపటానికి సలహాలడుగుతున్నారు.

రోజూరండిబాబు-"

వాలంటీర్ల ఆందోళన

కాని, చేయవలసిన పని ఇంకా ఎంతో వుంది. ఈక్రింది సమస్యలపై వాలంటీర్లు బెజవాడ పౌరులలో ఆందోళన చేస్తున్నారు.

(1) బెజవాడలోని లక్షమంది ప్రజలకు 5 డిపోలు చాలవు. అందుకని డిపోలు యింకా ఎక్కువగా తెరవాలని ఆందోళన సాగిస్తున్నారు. ప్రతిపేటలోనూ సభలు జరిపి, పేటపేటకూ డిపోలేర్పాటు చేయాలని, "వార్డు ఆహార కమిటీ"లను కుల, మత, పార్టీవిభేదాలు లేకుండా ఏర్పాటు చేస్తున్నారు.

(2) ఏ యే వార్డులో ఎంతమంది ప్రజలు నివసిస్తున్నారో లెక్కలుతీసి, ఏ యే వస్తువులు ఎంతెంత కావాలో అంచనా తయారు చేస్తున్నారు.

(3) నూటికి పావలా చొప్పున కరువుపన్ను వసూలు చేసుకోటానికి ప్రభుత్వం అధికారమిచ్చింది. దీన్ని పురస్కరించుకొని కరువు – పన్ను పేరుతో ఎక్కువ డబ్బు వసూలుచేస్తూ, వసూలుచేసినదాన్ని వినియోగించకుండా గుటకాయస్వాహా చేస్తున్న వర్తకుల చర్యల్ని బయటపెట్టుతున్నారు. కరువు పన్నంటూ ప్రజలదగ్గర వసూలుచేయవద్దనీ, డిపోలవల్ల కల్గుతున్న నష్టాన్ని ప్రభుత్వమే భరించాలనీ ఆందోళనచేస్తున్నారు.

(5) మొత్తం పట్టణానికి కావలసినసరుకుల కొరత లేకుండా [illegible] నెలలకు సరిపోయేటట్లన్నా స్టాకులో ఉంచాలని ఆందోళన చేస్తున్నారు.

ఈ కోర్కెలు నెరవేరిననాడే ఎంతో ఒకంత ప్రజలకు సహాయం లభిస్తుంది. ఇందుకోసం ప్రజల్లో ఐక్యత అవసరం. అవసరమేకాదు ఐక్యతవుంటేనే యీ కరువు సమస్యను పరిష్కరించుకోగల్గుతాం. చేతులు ముడుచుకొని నిరంకుశ ప్రభుత్వంవైపు కళ్లు తెరుచుకుకూర్చుంటే ప్రయోజనం శూన్యం. అందుకని ప్రజలు ఐక్యం కావాలి.

జాతీయ ప్రభుత్వాన్ని స్థాపించుకోవాలి. అప్పుడే అందరకూ ఆహారసామాగ్రి అవలీలగా లభ్యమౌతుంది. ఈదృఢ విశ్వాసంతోనే కమ్యూనిస్టులు కృషి చేస్తున్నారు.

నిర్బంధాలు - బెదరింపులు

యీ నెల ఒకటో తారీఖునాడు అర్ధరాత్రి వేళ రంగనాయకులదెనుంచి ఆళ్ళ జగన్నాథరావుగారు సూరి వీధు వచ్చారు. ముగ్గురు సివిల్‌గార్డులు వారిని నడివీధిలో ఆపి, అరెస్టు చేస్తామని బెదిరించి, యిరవై అయిదు రూపాయలు తీసికొని వదిలిపెట్టారు. పోలీసు స్టేషనులో రిపోర్టుచేస్తే - డబ్బు మళ్ళా యిప్పించి వార్నింగుతో వాళ్ళను వదలిపెట్టారు.

"ప్రజాశక్తి" పై పోలీసులపగ

గుంటూరు జిల్లా వినుకొండలో స్థానిక పోలీసు అధికారులు "ప్రజాశక్తి" పాఠకులను పిలిపించి "ప్రజాశక్తి"ని చదవవద్దనీ, చదివితే అరెస్టు చేస్తామనీ బెదరిస్తున్నారు. కమ్యూనిస్టులకు భోజనాలు పెట్టవద్దని హోటల్ యజమానుల్ని భయపెడుతున్నారు.

సోదాలు

యీ నెల రెండో తారీఖున బెజవాడ తాలూకా కొండపల్లిలో రైతు సంఘాధ్యక్షులయిన దొడ్డా రంగనాయకులుగారి యిల్లూ, యువజన సంఘ అధ్యక్ష కార్యదర్శులైన బి. వెంకటేశ్వరరావు మాజేటి సుబ్బారావుగార్ల యిండ్లూ, సోదా చూశారు. రైతుసంఘ సభ్యత్వఫారాలకోసం సోదాచూసినట్లు తెలుస్తోంది

సోదాచూసిన యిళ్లలో ఏమీ దొరకలేదు

తిరుపతిలో స్థానిక పోలీసులు కమ్యూనిస్టుపార్టీ ఆఫీసును, అద్దెకుతీసికొన్న యింటి యజమానువద్దకు పోయి పార్టీ ఆఫీసు తీసివేయించమనీ, లేకపోతే ఏమిటో చేస్తామనీ బెదరిస్తున్నారు.

అరెస్టులు

ఫిబ్రవరి 8 వ తారీఖున పొన్నూరు పోలీసులు బాపట్ల తాలూకా, పెదనందిపాడు గ్రామంలో కామ్రేడ్సు బి. వి. రాజు, కొల్లా వెంకటాద్రియయ్య, జి. వెంకటేశ్వర్లుగార్లను అరెస్టుచేశారు. పాంచాద్రు సంస్కృత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కామ్రేడ్ ముమ్మిడివేని లక్ష్మీనారాయణగారినికూడా అరెస్టుచేయుటానికి వచ్చారు. వారు యింటివద్ద లేకపోయారు.

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో యీఅరెస్టులు జరిగాయి.

యీనెల 6వ తారీఖున మన్నవలో (గుంటూరుజిల్లా) యువజనసంఘ కార్యదర్శి మన్నవ రంగారావుగారిని స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో అరెస్టు చేశారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో యిటీవల అరెస్టు చేయబడిన కామ్రేడ్సు భూపతిరాజు లక్ష్మీనరసరాజుగారిని, కోటిపల్లి అప్పన్నగారినీ 12-2-43 న రాయవేల్లూరుకు డిటెన్యూలుగా తీసుకెళ్లారు

ఒంగోలు మునిసిపల్ హైస్కూలులో హిందీ పండితుడగు కామ్రేడ్ దొడ్డవరపు కామేశ్వరరావుగారి యిల్లు 10-2-43 వ తేదీ ఉదయం స్థానిక పోలీసులు సోదాచేసి, కామ్రేడ్ కామేశ్వరరావుగారిని యిండియా దేశరక్షణ చట్టముక్రింద అరెస్టుచేసి ఒంగోలు సబ్ జైలులో వుంచారు. వారిని ఉద్యోగంనుండి సస్పెండు చేసినట్లు తెలుస్తుంది.

తహశీల్దారు వుత్తరవు

కామ్రేడ్ వేముకపల్లి ఆంజనేయులు (హనుమంతరావు) కేసు సందర్భంలో డిఫెన్సు తరఫున చింతలపూడి (పశ్చిమగోదావరి) మున్సబ్‌గారు సాక్ష్యం చెప్పారు.

సాక్ష్యం చెప్పిన వెంటనే వారిని ఉద్యోగంనుంచి డిస్మిస్‌చేస్తూ 24 గంటల్లోగా రికార్డంతా కరణంగారికి వప్పచెప్పమని తహశీల్దారు ఆర్డరు జారీచేశారు.

కమ్యూనిస్టులపై కోపం

జనవరి 30 వ తారీకున ఒంగోలు తాలూకా కమ్యూనిస్టు కమిటీ అధ్యక్షులూ, కిసాన్ అధ్యక్షులూ, వ్యవసాయ కూలీ సంఘ అధ్యక్షులూ, మ్యునిసిపల్ యూనియన్ కార్యదర్శి కరువు పరిస్థితులను గురించి సబ్ కలెక్టరుతో మాట్లాడటానికి అనుమతి కోరారు. "కమ్యూనిస్టులు ఐక్యతా కార్యక్రమం ద్వారా ఆర్థిక కష్టాలను పోగొడుతూ ప్రజా సామాన్యాన్ని రాజకీయాలవైపుకు మళ్ళిస్తున్నందువల్ల అనుమతి [illegible] బడదని" సబ్‌కలెక్టరుగారు సమాధానం చిత్తగించారు.

తిండి పెడితే శిక్ష!

కామ్రేడ్ పూర్ణచంద్రరావు చింతలపూడి తాలూకా (ప. గోదావరి) ఎర్రగుంటపల్లి వగైరా గ్రామాలకు వెళ్లి, ఐక్యతా సందేశాన్ని గురించి ప్రచారం చేస్తుంటే, చింతలపూడి సబ్‌ఇన్‌స్పెక్టరు కొందరు గ్రామస్థుల్ని పిలిపించి, ఇట్టివారి నెవరికైనా రానిచ్చినా - తిండి పెట్టినా శిక్షిస్తానని బెదరించారు.

కామ్రేడ్ నరసింహం లెనిన్ దినోత్సవంనాడు (జనవరి 21) బైరాగివేషం ధరించి ఫేసిస్టువ్యతిరేక గీతాలు పాడుచు పార్టీనిధి వసూలు చేస్తుంటే, పై సబ్ ఇన్‌స్పెక్టరు కామ్రేడ్ నరసింహం తండ్రిని పిలిపించి, యీ దఫా యిలాంటి వేషాలువేస్తే అరెస్టుచేస్తానని బెదిరించారు.

విడుదలలు

గుంటూరుజిల్లా వినుకొండలో జనవరి 22 వ తారీఖున అరెస్టుచేసిన కామ్రేడ్స్ వి. నాగులు, టి. సీతారామయ్యగార్లనూ, హిందీమాష్టరుగారినీ 15 రోజులు రిమాండులో ఉంచి విడుదల చేశారు

ఒంగోలులో అరెస్టుచేయబడ్డ కామ్రేడ్స్ వి. వి. రాఘవస్వామి, కె. వి. నరసింహంగార్లను కూడా విడుదల చేశారు.

• • •

జాతీయ యువజన సంఘానికి రాజీనామా

బాపట్ల తాలూకా జాతీయ యువజన సంఘ కార్యదర్శి గారికి

అయ్యా,

చాల కాలంనుండి, తాలూకా, జిల్లా యువజన సంఘాలను స్థాపించి, అన్ని రకాల యువకులనూ చేర్పించి యువజనోద్యమాన్ని అభివృద్ధి పరచుచున్న సమయంలో, వేరుగా జాతీయ యువజన సంఘాలంటూ యువకుల ఐక్యతను విచ్ఛిన్నంచేయుటం నాకిష్టంలేదు.

కాన యువజనోద్యమంయొక్క క్షేమాన్నికోరి, యువకుల ఐక్యతను కాపాడుటకుగాను నా జాతీయ యువజనసంఘ అధ్యక్షుని పదవికి రాజీనామా యిస్తున్నాను. మీరుకూడా యీ విచ్ఛిన్న కార్యక్రమాన్ని కట్టిపెట్టి, యువజనోద్యమాన్ని బలపరుస్తారని ఆశిస్తున్నాను. నా రాజీనామా అంగీకరించండి.

ఇట్లు,

కొమ్మూరు, 4-2-43 } కె. వి. ప్రసాదరావు, జా॥ యు॥ సంఘ పిర్కా అధ్యక్షుడు.

• • •

"జమీన్ రైతు" లో పచ్చి అబద్ధాలు

మా గ్రామంలో జనవరి 6 వ తేదీన జాతీయ యువజన సంఘ ఎన్నికలు నా అధ్యక్షతను జరిగినవనియూ, మా గ్రామ యువకులంతా "ఫాసిస్టు మతా" వలకుబడినుండి యీ సంవత్సరం జాతీయ యువజన సంఘాల్లో చేరారనియూ, ప్రకటించబడింది. ఇదంతా శుద్ధ అబద్ధం. ఈ సంగతి నాకేమీ తెలియదు.

ఇట్లు,

(సం) పాలపుగు వెంకట శివనారాయణ,

[illegible] 18-1-43.

ఆహారసమస్యపై

పార్టీలన్నీ ఐక్యమవుతున్నాయి

[illegible]

"కలిసి పనిచేదాం!"

పంజాబు ముస్లింలీగ్ యొక్క సంయుక్త కార్యదర్శి, మౌల్వీ[illegible] సభలో ఈ క్రింది విధంగా హెచ్చరించారు:-

"మన ప్రజలందరినీ ఆకలిబాధ పీడించివేస్తోంది. జపాన్ ఫాంతకులు మన నగరాలపై బాంబుల వర్షం కురిపిస్తున్నారు ఎప్పుడు దండయాత్ర చేస్తారో చెప్పలేం ఈ దేశం మనది. మన దేశాన్ని మనమే రక్షించుకోవాలి హిందువులు - మహమ్మదీయులు - శిక్కులు, అంతా కలిసి మనం 40 కోట్లమందిమి. అధిక లాభాల దోపిడీని అరికట్టడానికి యీ రోజున మనం నడుం బిగించాము: ఇలా మనం చేయకపోతే జపానువాళ్లొచ్చినప్పుడు వాళ్ళకుకూడా మనం లొంగిపోవడమే జరుగుతుంది. కనుకనే మన మందరం ఐక్యతతో ముందుకు వచ్చి, మన ఆహారాన్ని - మన భవిష్యత్తును ఇప్పుడే మన చేతుల్లోకి తెచ్చుకోవాలి, ఆకలి- హిందూ - మహమ్మదీయుల మధ్య విచక్షణ చూపదు. జపాన్ రాక్షసులుకూడా యింతే. ఏ యే సంస్థలకు మనమంతా చెందియున్నామో, వాటిలో చిత్తశుద్ధితో పనిచేస్తూ, అందరికీ అవసరమైన ఆహారం సంపాదించుకోవడానికి, మన దేశంలో మనం సురక్షితంగా జీవించడానికి, కలిసి పనిచేదాం."

కోర్కెలు

లాహోరు పౌరులందరు యీ క్రింది కోర్కెలు [illegible] కోరుతూ, ఏకగ్రీవంగా ఒక తీర్మానం ఆమోదించబడింది:

(1) ప్రభుత్వం [illegible]

(2) ప్రభుత్వం [illegible] సరుకులు కావాలి.

(3) వివిధ ప్రదేశాలలో స్థాపించబడే డిపోలపై స్థానిక ప్రజా ప్రతినిధుల అజమాయిషీ ఉండాలి

(4) ప్రజల అవసరాలమేరకు ప్రభుత్వ ఆహార పదార్థాలను [illegible]

(5) [illegible]

(6) ప్రజా ప్రతినిధుల పెత్తనం కలిగిన రేషనింగు [illegible]

(7) ప్రజల ఆహారం [illegible] ప్రాంతాలకు సరఫరా చేయడానికి చక్కని [illegible] యేర్పరచాలి.

లాహోరులో ఒక కేంద్ర ఆహార కమిటీని, వివిధ వార్డులలో వార్డు కమిటీలను, నిర్మించడానికి వివిధ ప్రజా సంస్థలు సహకారం చేయవలసినదిగా హెచ్చరిస్తూ మరొక తీర్మానం చేయబడింది.

వాలంటీరు దళం

ఈ క్రింది పనులు నిర్వహించడానికి ఒక వాలంటీరు దళాన్ని కూడా యేర్పరచాలని పై సమావేశం తీర్మానించింది.

(1) ఎవరెవరు విక్రయిస్తున్నారో, ఎవరు అధిక లాభాలు గుంజుతున్నారో, ఎవరు దొంగ మార్కెట్టులో సరుకు అమ్ముతున్నారో, ఎవరు లంచాలు తీసుకొంటున్నారో కనిపెట్టి చేయడం

(2) రేషనింగు ప్రవేశపెట్టడానికి, ఒక్కొక్క కుటుంబానికి ఎంత సరుకు అవసరమో లెక్కలు వేయడం

(3) ప్రభుత్వ డిపోలవద్ద అమ్మకాన్ని కనిపెట్టి చేయడం

(4) గిడ్డంగులలోను, షాపులలోనువున్న మొత్తం స్టాకునూ, ప్రజల అవసరాలనూ సమన్వయం చేసి, ఆహార పదార్థాల ఎగుమతి దిగుమతులకు చక్కని రాకపోకల సౌకర్యాలు కలిగించడం.

[illegible] లో

[illegible] ప్రజల ఆహార సమస్యను పరిష్కరించు [illegible] వ తేదీని లాహోరులో ఒక [illegible] జరిగింది. ముస్లింలీగ్, రైతుసంఘ [illegible] పార్టీ, కార్మికసంఘాలు, భారత [illegible] మొదలైన సంస్థల ప్రతినిధులు యీ [illegible] మొత్తం 8000 మంది [illegible] కామ్రేడ్ [illegible]

[illegible] గోధుమలపై [illegible] ప్రకటించింది. [illegible] అందరూ ఏకగ్రీవంగా. [illegible] అధికలాభాల దోపిడీతో [illegible] ప్రభుత్వం లొంగిపోయిందని [illegible] గోధుమలపై [illegible]

మంటలబాంబుల్ని ఆర్పడమెలాగ?

కామ్రేడ్ [illegible]

మంటలబాంబులను చల్లార్పడంలో ముఖ్యముగా గమనించవలసిన విషయ మేమంటే, బాంబుకన్న ముందుగా, బాంబువల్ల నిప్పు అంటుకున్న వస్తువులను చల్లార్చాలి. ఇందుకు అధికంగా నీటిని ఉపయోగించాలి.

(1) మెగ్నీషియమ్ బాంబును ఆర్పుట :—

ఇది మంటల బాంబు లన్నిటిలోనూ ఎక్కువ ప్రమాదకరమైనది కరిగి మండుచున్న మెగ్నీషియం దూరముగా వ్యాపించి దానికి అందిన వస్తువు లన్నింటిని అంటించును ఇది ఎక్కువ వేడిమితో మండుట వల్ల ½ అంగుళానికి తక్కువ మందంగల ఉక్కురేకునుకూడా కరిగించివేయగలదు; జాలాలు కూడా చీలలుతిని కరిగిన మెగ్నీషియము లోపలవున్న వస్తువుల నంటించును.

జర్మన్ మెగ్నీషియమ్ బాంబులు 2¼ పౌనుల బరువు, జపాను బాంబులు 4½ మొదలు 25 పౌనుల వరకు బరువు వుంటాయి.

శరీరానికి రక్షణగా (బల్ల, గోడ మొదలైనవి) ఏదైనా లేకుండా, క్రిందపడిన ½ నిముషమునకు 2 నిమిషాలకు మధ్య మెగ్నీషియం బాంబును సమీపించుట ప్రమాదకరం. 2¼ పౌన్లు బరువుగల మెగ్నీషియమ్ బాంబు, పడిన ½ నిముషములోపలనే 18½ అంగు॥ పొడవు 14 అంగు॥ వెడల్పు గలిగి మూడు అంగుళాల యిసకతో నింపి కట్టబడిన బస్తాను దానిపై ఉంచితే దానివల్ల ప్రమాదం తగ్గిపోతుంది. లేనిచో ఎంత బరువు గల బాంబైనా 2 నిముషముల పిమ్మట కరిగి మండుచున్న మెగ్నీషియంపై పొడవు కర్రలుగల పారల్లతో యిసుకపోసి ఆర్పవచ్చును.

మెగ్నీషియమ్ బాంబుపై నీరు ఉపయోగించుటకు స్టిరప్ పంపు అవసరం బాంబుచుట్టూ మండే వస్తువులుంటే, జల్లుగాను, లేనిచో ధారగాను నీటిని బాంబుపై ఉపయోగిస్తే బాంబు త్వరగా మండిపోయి ప్రమాదం తొలగుతుంది.

(2) పాస్వరపు బాంబు :—

ఈ బాంబు క్రిందపడగానే ఇందులోని భాస్వరపు రబ్బరు గోళీలు దూరము చెదరి పడి, అన్ని వస్తువులను అంటిస్తాయి. ఈ గోళీ లన్నింటిపై ముందుగా చెంబులతో నీళ్ళు పోసిగాని, స్టిరప్ పంపు జల్లులతోగాని లేక తడి యినకతోగాని ఆర్పివేయాలి. పిమ్మటగరిటెలతోగాని, గొట్టాలతో (Scoops) గాని బకెట్లువంటి [illegible] [illegible] (భాస్వరం [illegible]) [illegible]

(3) నూనె బాంబు :—

మండుచున్న నూనెపై నీటిపోస్తే, అది నీటిపై [illegible] [illegible] పారలతో ఇసుక [illegible] ఆర్పాలి.

(4) [illegible] బాంబు :—

[illegible]

మంటల బాంబులమండి దీపికావలసిన జాగ్రత్తలు

(1) [illegible]

(2) [illegible]

(3) [illegible]

(4) [illegible]

(5) [illegible]

(6) [illegible] మంటల [illegible] జాగ్రత్త పెట్టుకోవాలి.

కరువు

సుమంగళిలోని "బేతాళుసామి దేవుడా" అనుమాదిరి

"కార్యవాది"

మాయదారి కరువు వచ్చెరా!
— సోదరా!
మానవులను మాడ్చుచుండెరా!
కూటికి మొగమువాచి
కుటుంబాలు యెన్నెన్నో
కూలిపోవుచున్నాయి:
మేలు దలువరయ్యయ్యో! — మాయ॥
నిత్యభృత్యము విలువ లేయను,
— మన చేతుల్లో
చెల్లని యేగాని వున్నదా?
అదనుజూచి వర్తకులు
పదిలముగా సరుకులుకొని,
కొట్లల్లో నిలువజేసి,
కొండెక్కి కూర్చుండిరి — మాయ॥
సంపాదన సన్నగిల్లినా,
— మాస్తుండగ
సరుకుల ధర పెరిగి పోయెరా
పట్టెడు కరువాయెను;
పొట్టకు కరువాయెను;
ఇంతెందుకు వంటలోని
సరుకులన్ని వెరువాయెను — మాయ॥
[illegible] పెట్టిరి
— [illegible]
[illegible]
మోసమని తెలిసికూడ
మన ప్రభుత్వ మీనాడు,
దొంగ మార్కెట్టుకెల్లి
దోహదంబిచ్చుచుండె — మాయ॥
ప్రభుత్వం పరికింపదాయెను
— పాటులేక
[illegible] ఎందరో
ప్రజాయుద్ధ మిదిగదా
పాపిష్టుల పడగొట్టి
[illegible]
[illegible] — మాయ॥

ప్రజా సమీకరణవల్ల ప్రజా విజయాలు

అనంతపురం కాలేజీ [illegible] తన సమీపంలో అరెస్టు చేయబడిన 8 గురు విద్యార్థుల్ని కాలేజీ ప్రిన్సిపాల్ సస్పెండు చేశారు. ఆ కేసు కొట్టి వేయబడి, [illegible] విద్యార్థులు [illegible] (డిసెంబరు 17) ప్రిన్సిపాల్ మాత్రం తన సస్పెన్షన్ ఉత్తరువు రద్దుచేయజాలనని జనవరి 8 వ తేదీని తెలియజేశారు. ఈ చర్యపట్ల అసమ్మతిని ప్రకటిస్తూ, అనంతపురం విద్యార్థులలో మహాజర్[illegible] [illegible] కాలేజీ, ట్రైనింగు కాలేజీ [illegible]. దానిపై 400 మంది కాలేజీ విద్యార్థులు, 332 రు హైస్కూలు విద్యార్థులు, 119 మంది గవర్నమెంటు ట్రైనింగ్ స్కూలు విద్యార్థులు సంతకాలు చేశారు. గుత్తి, కళ్యాణదుర్గం, ధర్మవరం, విద్యార్థులుకూడా యిట్టి మహజర్లపై సంతకాలుచేసి పంపారు.

ఫలితంగా, జనవరి 25 తేదీని విద్యార్థులందరినీ కాలేజీలో [illegible].

అనంతరాయ కాలేజీ ప్రిన్సిపాల్ విద్యార్థుల్ని "[illegible]," "రౌడీలు," "పాతూరుదోమలు" యిత్యాది పదాలతో అవమానించుతున్నారు. ఫిబ్రవరి 3 వ తేదీన ఇద్దరు విద్యార్థులు కాలేజీకి ఆలస్యంగా వచ్చినందుకు వారిని కోపంతో [illegible]. తన్ని బయటికి [illegible] బెదరించి, రు. 5 జుల్మానా విధించారు. [illegible] విద్యార్థులు సమావేశమై, యీ చర్యను ఖండిస్తూ తీర్మానాలు గావించి, వాటిని ప్రిన్సిపాల్‌కు పంపించారు. అసాయంకాలం 5 గంటలకు సుమారు 400 మంది హిందూ-మహమ్మదీయ విద్యార్థులు విద్యార్థి సంఘ యాజమాన్యాన కాలేజీ హాలులో సమావేశమై, ప్రిన్సిపాల్‌ను పిలిచి, తమ సంఘార్యతనిద్వారా ప్రిన్సిపాల్ అడిన దుర్భాషలను ఉపసంహరించుకోవాలని కోరారు. కాని, ప్రిన్సిపాల్ నిరాకరించారు. కాని, విద్యార్థులు మాత్రం [illegible]. 6 వ తేదీని ప్రిన్సిపాల్ దగ్గరకు [illegible] ప్రతినిధులు డెప్యుటేషన్‌గా వెళ్ళి తమ తీర్మానాలను గురించి [illegible] గట్టిగా వాదించారు.

విద్యార్థుల ఐక్యతకు ప్రిన్సిపాల్ లొంగక తప్పింది కాదు. [illegible] దుర్భాషలాడనని ప్రతి తరగతి [illegible] ప్రతినిధులద్వారా చదివి వినిపించారు.

రాజమండ్రి అల్యూమినియం కార్మికులకు విజయం

[illegible] ఆహారపదార్థాల ధరలు విపరీతంగా [illegible] యీ రోజులలో, రాజమండ్రి అల్యూమినియం ఫ్యాక్టరీ కార్మికులు ఎక్కువ కూలికావాలని ఆందోళన సాగించారు. ఫిబ్రవరి 4 వ తేదీని స్త్రీ కార్మికులు ముందుకువచ్చి, తమకిచ్చే రోజుకూలి 0-5-0 ను [illegible] పెంచవలసిందని కోరారు. [illegible] ఇతర కార్మికులు ఎక్కువ కూలికై ఆందోళన ప్రారంభించారు. మూడు కంపెనీల కార్మికులు [illegible] సమావేశమై, 8 గురు అర్గనైజర్ల కమిటీని ఎన్నుకున్నారు. కార్మికులు పనులకు వెళ్ళకుండా, అర్గనైజింగ్ కమిటీ యీ క్రింది కోర్కెలతై [illegible] యాజమానులవద్దకు డెప్యుటేషన్ వెళ్ళింది.

100 పొయ్యిలకు తర్ని పనివాళ్ళకు రు. 9 మంది రు. 11 రూ. [illegible] పనివారలకు రు. 8 మంది రు. [illegible] రూ. [illegible] రు. 13 [illegible] రు. 15 రూ. మట్టి వనిపేవారికి రు. 7 మంది రు. 8 రూ. ఎక్కువ చేయాలి. మొదట ఒక్క కంపెనీ [illegible] యీ రేట్లకు అంగీకరించారు. తరువాత, [illegible] పెద్ద కంపెనీలు 25 చిల్లర కంపెనీలవారు, [illegible] ఆందోళన ఫలితంగా పై కూలిరేట్లకు అంగీ[illegible]. అల్యూమినియం [illegible] తయారుచేసే [illegible] కంపెనీలోకూడా దాదాపు [illegible] [illegible] 15 [illegible] చొప్పున ఎక్కువ కూలి యివ్వడానికి సమ్మతించారు.

ఈ విజయాలను స్థిరపరచుకొంటూ, తమ చైతన్యాన్ని యింకా వృద్ధి చేసుకోవడానికి కార్మికులు తమ సంఘాన్ని పునర్మించుకున్నారు.

అడితి కార్మిక సంఘ విజయం

రాజమండ్రి అడితి కార్మికులు (కోటిలింగాల) నూటికి రు 25 యుద్ధ అలవెన్సుకోసమూ గావించిన ఆందోళన ఫలితంగా, ఫిబ్రవరి 4 వ తారీఖున విజయాన్ని సాధించారు.

తోళ్ళకార్మికులకు పండుగ మామూళ్ళు

100 కి రు. 25 చొప్పున రివాజుగా యిచ్చేపండుగ మామూళ్ళను రద్దుచేస్తూ, రాజమండ్రిలో ఒక తోళ్ళ కంపెనీ యజమాని పేచీ ప్రారంభించారు. ఆ సొమ్మును కార్మికసంఘానికియడం మానివేస్తే మామూలు యిస్తానన్నారు. కాని, కార్మికులు ఐక్యతతో నిలబడి, ఆందోళన చేయడంవల్ల, ఆ షాహుకారు పండగ మామూళ్లకు అంగీకరించవలసి వచ్చింది

కిరసనాయిలు సప్లయి

జనార్దనపురం గ్రామంలో కిరసనాయిలు అన్ని యిళ్లకు సరిగా అందుటలేదు గ్రామ యువజనసంఘం జోక్యం కలిగించుకొని, అందరికీ రేషనింగ్ కార్డులిచ్చి, అన్ని యిళ్లకూ కిరసనాయిలు న్యాయంగా అందజేస్తోంది. కాని, కిరసనాయిలు ఇంకా కావలసి యున్నది కాబట్టి తహశీల్దారుకు, రివెన్యూ ఇన్‌స్పెక్టరుకు అర్జీలు పంపింది.

మునిసిపల్ కార్మికులకు కరువుభత్యం

[illegible] (పెద్దాపురం తాలూకా) పంచాయతీ బోర్డు కార్మికుల ఆందోళన ఫలితంగా, ఆగస్టునుంచి కరువుభత్యం నెల 1 కి రు 4 చొప్పున యిస్తున్నారు.

పెద్దాపురం మ్యునిసిపల్ కార్మికులకు నెల 1 కి రు 2 మాత్రం కరువుభత్యం యిస్తున్నారు. క్యాజువల్ లీవు, సిక్‌లీవు, మెటర్నిటీలీవు యివ్వడానికి అంగీకరించారు.

బుర్రకథల ద్వారా ప్రజా సమీకరణ

త్రావెల్లిగూడెం తాలూకాలో ఉప్పరగూడెం అనే మాలపల్లి వుంది. అక్కడి కూలీలు కూలీ సంఘంలో సభ్యులుగా చేరవలసిందని యువకులు ఎంత ప్రయత్నించినా, ప్రయోజనం లేకపోయింది. అంతట తాంబుర, డక్కీ మొదలైన సాధనాలతో "చైనా గెరిల్లా యోధులు" అనే బుర్రకథను ప్రారంభించారు. అందులో సంఘీభావం యొక్క ప్రభావాన్ని గురించి కూలీలు స్పష్టంగా తెలుసుకున్నారు. చాలామంది కూలీ సంఘంలో సభ్యులుగా చేరారు. ఇది అక్కడి క్రైస్తవ ఉపాధ్యాయునికి కంటకంగా తోచింది. కూలీసంఘంలో చేరవద్దని, చేరితే అనేక కష్టాలొస్తాయనీ దుష్ప్రచారం ప్రారంభించాడు. కాని, గింజల ధరలు పెరుగుట, అమ్మకంలో షావుకార్లు చేసే అన్యాయాలు మొదలగు సమస్యలపై యువకులు కూలీలందరినీ సమీకరించగలిగారు. కంట్రోలు ధరలు అమలు జరిగేటట్లు చేయవలసిందని కోరుటకు కూలీలు తహశీల్దారు వద్దకు ధాయబారం వెళ్ళాలని సూచించారు. కాని, క్రైస్తవ ఉపాధ్యాయుడు, తానే వెళ్ళి చేయిస్తానన్నాడు. యువకులు సరేనన్నారు. తాముకూడా వెనకాల వస్తామన్నారు. సరిగా నాయకత్వం వహించకపోతే తామే ముందుండి నడిపిస్తామన్నారు. దానితో ఉపాధ్యాయుడు వప్పు జారినట్లు జారాడు. యువకులు పూనుకొని, ఈ సమస్యపై తీవ్రంగా కృషి చేస్తున్నారు. జపానువారు బౌద్ధ మతస్థులనీ వారు చాలా దయాపరులనీ, యువకులు చెప్పే మాటలువిని చెడిపోవద్దనీ, క్రైస్తవ ఉపాధ్యాయుడు ప్రారంభించాడు. కాని ఫాసిస్టు రాక్షసుల అఘాయిత్యాలను గురించి తెలుసుకున్న కూలీలు ఆ దుష్ప్రచారానికి లొంగలేదు. "మీకన్ని యిస్తున్నాయి; కూలీలను వాటిలోకి రానియ్యండి!" అనే నినాదాన్ని లేవతీశాడు ఆ ఉపాధ్యాయుడు. దానిపై యువకులు నేటి సమాజంలో వున్న లోపాలనుగురించి వివరంగా తెలియజేసి, కూలీలు - పేద రైతులు ఏకమై అత్యవసరమైన తిండి సమస్యను ఎలా పరిష్కరించుకోవాలో బోధించి, ఆ విధ్వంసకారుని పన్నాగాన్ని భగ్నం చేశారు. కార్మిక[illegible] ఆతని [illegible] లేవదీసి, "కాంగ్రెసు వారికోసమే!" అనే [illegible] ప్రారంభించాడు యువకులుగాని, కూలీలుగాని [illegible] గింజలో జోక్యం కలిగించుకోకుండా, [illegible] పడిది వెళ్ళిపోయాడు. కమ్యూనిష్టు [illegible] చేసిన ప్రయత్నం విఫలమయింది.

నాదెళ్ళవారిపాలెంలో జనవరి [illegible] "దేశభక్తులు", "ద్రోహి", "ప్రేమగీత", "[illegible]", "తండి - ఆత్మరక్షణ" అనే నాటికలను [illegible] దారు. సుమారు 700 మంది ప్రేక్షకులు [illegible] ఉండి, ఆనందించారు. నాటికల మధ్య "[illegible]" [illegible] తీసుకున్నారు.

యార్లగడ్డలో, ఫిబ్రవరి 25 వ తేదీ రాత్రి [illegible] బుర్రకథకు సుమారు 1,000 మంది ప్రజలు వచ్చారు. పార్టీనిధికి విరాళా లీయవలసిందని [illegible] రు. 15 లు, బియ్యం, ధాన్యం వగైరా యిచ్చారు.

మంచికలపూడి గ్రామంలో, గ్రామ [illegible] సంఘ యాజమాన్యాన యీ నెల మొదటి వారంలో "దేశభక్తులు" అనే నాటకం, వివిధ విచిత్ర వేషాలు ప్రదర్శించబడ్డాయి. బుర్రకథ కూడా చెప్పారు. 6 గ్రామాలనుండి 1000 మంది స్త్రీ పురుషులు వచ్చారు. కామ్రేడ్ ఎం. సుబ్బారావు ఆహారపదార్థాల సమస్యను గురించి ఉపన్యసించారు.

దివి తాలూకా చినముత్తేవి గ్రామంలో, 8 వ తేదీని చెప్పిన డక్కీకథకు దాదాపు 500 మంది ప్రజలు వచ్చారు.

గూడూరులో, రంజాన్ పండుగకు హిందూ-మహమ్మదీయ యువకులు సాధువుల వేషాలు వేసుకొని, "తబ్బిముఠా" పాటను పాడుతూ, పార్టీనిధికి రు 4-0-0 వసూలు చేశారు. ప్రజలు గుంపులు గుంపులుగా సమావేశమై, పాటలోని అర్థాన్ని తెలుసుకొంటూ ప్రశంసించారు.

ఈ వైఖరి యుద్ధకృషిని కుంటు పరుస్తుంది

యుద్ధంలో ప్రజావిజయం లభించాలంటే, భీర ప్రజలపై స్థానికోద్యోగులు గావించే జబర్దస్తీలు నశించాలి. ఆహారపదార్థాల అధికోత్పత్తికి కావలసిన అవకాశాలన్నీ కల్పించబడాలి. కాని, దేశంలో అనేక చోట్ల స్థానికాధికారులు గావించే అక్రమాలవల్ల యుద్ధకృషి కుంటుపడుతుంది. కనుక, ప్రజా ఐక్యతతో వాటిని ఎదుర్కోవలసి వుంది

కాటూరు (కృష్ణా) లో ఒక కుటుంబ యొక్క ఆస్థిపై మున్సబుగారు క్రిందటి సంవత్సరం ఆ ఆస్థికి భాగస్థులైన వేర్వేరు వ్యక్తులవద్దనే శిస్తులు వసూలు చేశారు కాని, యీ సంవత్సరం కొన్ని ప్రత్యేక కక్షలవల్ల, పట్టా విడివడలేదనే నెపంతో, ఆకుటుంబంలోని ఒకరివద్ద తహశీల్ వసూలు చేసుకోలేదు గ్రామ రైతు సంఘ నాయకులు యీ విషయమై మున్సబుగారిని గతమానం మధ్యలో కలుసుకొనగా, రైతు సంఘాన్ని తండ్రీ కొడుకులు బండబూతులు తిట్టారు పైగా తహశీల్‌దగ్గరవారు అల్లరి చేశారని పోలీసువారికి, రెవిన్యూ అధికారులకూ, రిపోర్టుచేశారు.

అధికోత్పత్తికి యిది వ్యతిరేకం

యుద్ధావసరాలకు పంటల అధికోత్పత్తిని ప్రోత్సహించుటకనీ, బంజరుభూములను సాగుచేస్తే 3 సంవత్సరాల వరకు శిస్తు వసూలుచేయబడదనీ, ప్రభుత్వం ప్రకటించింది విడవలూరులో, నీటి సప్లయి సరిగా లేక, బంజరుభూములపై 5 లేక 4 తూములు మాత్రమే పండింది అయినప్పటికీ, స్థానికోద్యోగులు యకరం 1 కి రు 24 చొప్పున నిర్బంధముగా వసూలు చేస్తున్నారు.

గుడివాడ తాలూకాలో వెన్ననపూడి, కుదరవల్లి, పెదవిరివాడ, జొన్నపూడి, వగైరా గ్రామాలలో పేద రైతులు - కూలీలు బంజరు భూముల్ని సాగుచేసుకుంటే, 4 అణాలు మొదలు 8 అణాల వరకు పెనాల్టీలు విధించారు. ఫిబ్రవరి 1 మొదలు 11 వరకు గుడివాడలో జమాబందీ జరిగినప్పుడు, స్థానిక కూలీ సంఘ ప్రతినిధులు - రైతు సంఘ ప్రతినిధులు అధికారుల వద్దకు వెళ్ళి, పెనాల్టీలు రద్దుచేయవలసిందని కోరితే, 3 రెట్లు పెనాల్టీలకు 2 రెట్లు, 2 రెట్లు పెనాల్టీలకు ఒకరెట్టు, చొప్పున ఖాయం చేశారు. గట్టు పుట్టలు సమంచేసి, కొత్తసాగుచేయడంలో పంట తక్కువైనందున, పెనాల్టీలు భరించశక్యం కాకుండా వున్నాయి. నీటితీరువను మాత్రం ఖాయపరచి, నామినల్ పెనాల్టీ వేయవలసిందని కోరుతూ, తాలూకా రైతుసంఘ కార్యదర్శి ప్రకటిస్తున్నారు.

మొఖాసాదార్లు పెట్టే బాధలు

తిరువూరు తాలూకా (కృష్ణా) లో మర్లపాలెం గ్రామరైతుల్ని మొఖాసాదార్లు అనేక బాధలు పెడుతున్నారు గ్రామంలో పంటచెరువులకు మరమ్మతులు లేవు. అందువల్ల పంటలు సరిగా పండక, రైతులు అధిక శిస్తులు చెల్లించుకోవలసి వస్తోంది రైతులు 1929 లగాయతు జిల్లా అధికార్లకు తమ గోడు తెలియచేసుకుంటూ వచ్చారు. తత్ఫలితంగా, 1929 లో రు 1600 లకు, 1938 లో రు 2000 లకు, 1912 లో రు. 3,500 లకు, మరమ్మత్తులు చేయించవలసిందని పదేసదే ఉత్తరువులు వచ్చాయి. అయినప్పటికీ, మొఖాసాదార్లు ఖాతరీ చేయలేదు. అంతేగాక, రైతులు సొంతగా నీటిని కొనుక్కొని పంటలు పండించుకొంటూంటే, మొఖాసాదార్లు దావాలు వేసి, భూముల్ని వేలం వేయించుకొంటున్నారు.

రాయలసీమలో కరువు

అనంతపురం జిల్లాలోని పెనుగొండ తాలూకాలో యీ సంవత్సరం వర్షంలేక, మాగాణి పంటలు (చెరువుక్రింద పండేవి) పూర్తిగా నష్టమయాయి. మెట్ట పంట నాలుగోవంతు మాత్రమే పండింది. [illegible] కటిక బియ్యం సప్లయి చేయుగల "కొత్తచెరువు", "బుక్కపట్టణపు చెరువు" పూర్తిగా ఎండిపోయి, రు. 10 లక్షల విలువగల ధాన్యం పాడైనవి. సుమారు 20 గ్రామాలలో పేదప్రజలు ఆకలిమంటలకు గురికావలసి వచ్చింది ప్రభుత్వం కరువుపనులు [illegible] కాలో ప్రారంభించలేదు. ఈ విధంగా, పంటలు [illegible] కూలి దొరక్క, ఆకలిబాధతో పీడించబడే ప్రజలు అక్కడక్కడ లూటీలు ప్రారంభించారు.

పాయికారీ రైతుల దుస్థితి

మోర్సుమల్లి గ్రామ రైతుసంఘ కార్యదర్శి, [illegible] శెట్టి తిరుపతయ్యగారు యిలా వ్రాస్తున్నారు: నైజాం సరిహద్దుకవున్న బ్రిటిష్ ఇండియా గ్రామాల రైతులు అనాదినుంచి నైజాములో తమకున్న భూములలో పండిన ధాన్యాన్ని కాయిదీసిద తెచ్చుకొంటున్నారు. ఈ సంవత్సరం నైజాం ప్రభుత్వంవారు తమ రాష్ట్రంనుంచి ధాన్యాన్ని ఎక్కడికీ పోకుండా చేశారు. మన ప్రభుత్వంపై ఒత్తిడిచేసి తద్వారా నైజాంప్రభుత్వమువారికి రాజీపడేసి, అర్థము తెప్పించుకోవలసియుంది.

అనంతపురంలో స్వాతంత్ర్యవారం

అనంతపురం జిల్లా అంతటా 144 వ సెక్షన్ అమలులో ఉండడంవల్ల, బహిరంగసభలు జరుగలేదు. విద్యార్థి సంఘం పట్టణాన్ని 6 భాగాలుగా విభజించి, ప్రతిభాగంలో ఒక్కొక్క విద్యార్థి దళం చొప్పున జనవరి 20 నుండి 26 వరకు స్వాతంత్ర్య సందేశాన్ని ప్రచారం గావించేటట్లు ఏర్పాటుచేసింది జాతీయ ప్రభుత్వంయొక్క అవసరాన్ని గురించి, పాకిజనము ఎదుర్కొంటున్నా స్వాతంత్ర్య సంపాదన యెలా సాధ్యమవుతుందో విశదీకరిస్తూ, యీ దళాలు [illegible] [illegible] వెళ్ళి బోధించుతూ వచ్చారు సుమారు 1500 మంది ప్రజలలో స్వాతంత్ర్య సందేశాన్ని ప్రచారం గావించి, పార్టీనిధికి రు 50-11-0 వసూలు చేశారు. 26 వ తేదీని ఇండ్లలో రెండు సమావేశాలు జరిపి, స్వాతంత్ర్య ప్రతిజ్ఞను తీసుకున్నారు.

[illegible] ధర్మవరం విద్యార్థులుకూడా [illegible] స్వాతంత్ర్యవారం జరిపి, పార్టీనిధికి [illegible] వసూలు చేశారు.

★ ప్రపంచ యుద్ధ సమీక్ష

ప్రజా యుద్ధ రంగం

బ్రిటన్ అమెరికాల బాధ్యత

"రష్యన్ల విజా కొట్టేశాం; రష్యన్లపలా కొట్టేశాం." అని మొన్నటివరకు వదురుతూండిన బెర్లిన్ రేడియో, ఈనాడు, "బోల్షివిక్కులు ఇక్కడ ఎదురు దాడులు చేశారు, బోల్షివిక్కులు అక్కడ అధిక బలంతో విజృంభించారు - బోల్షివిక్కు దాడి చేశారు, బోల్షివిక్కు లది చేశా" రని గోలపెడుతూంది. అప్పుడు 'రష్యన్లు' అని అనవసరమేమిటి? ఇప్పుడు 'బోల్షివిక్కులు' అని అనడమేమిటి? పరిశీలించిచూస్తే, ఈమాటలమార్పులోనే రక జరుగుతూంది పరిస్థితులలో కలిగిన ప్రధానమార్పంతాను.

యుద్ధ రంగంలో నాజీలు మొనగాళ్లయి ముందుకు పోతూ వుండిన రోజులవి. రష్యన్లో అతి తెలిక్కు అన్న ధీమాతో మనస్సు మన్నూ తెలియకుండా వుండిన రోజులవి. అందుకే చులకనగా 'రష్యన్లు' అని చప్పరించేస్తూండేవారు. గత శీతాకాలంలో గట్టి దెబ్బలు తిన్నప్పుడే తిరిగి సోవియట్ సేనలమీద గట్టి దెబ్బ తీయగలమనే ధీమా నాజీలకుండింది.

ఈ నా డు

కాని ఈనాడో - పరిస్థితులు మారిపోయాయి. సోవియట్ రంగంలో శోక ముదుచకోలి ఒకటే పరుగు సాగిస్తున్నారు నాజీ 'మొనగాళ్లు'. నిలబడ్డ చోట నుంచి పోనీయకుండా వెన్నువగల తంతోంది రెడ్ ఆర్మీ. గతవారం రెడ్ ఆర్మీ ఎలాంటి విజయాలు సాధించిందో చూడాం. మొన్న పీరవ తేదినాటికి (అంటే - సోవియట్ విజయ యాత్ర ప్రారంభమయిన 81 రోజులలో) ఒక వదరవు మైళ్ళ ప్రదేశాన్ని వదిలి నాజీలు పారిపోవలసి వచ్చింది. ఈ వారంలో మరి గొన్ని అమోఘ విజయాలు—కుర్స్కు, బైలో గొరొడ్, క్రాస్నడార్, రాస్టావ్, వోరోషిలావ్‌గ్రాడ్ - లయి పట్టుబడగిన ఈ నగరాలన్నీ రెడ్ ఆర్మీ పరమయ్యాయి. ఇంకా ఎన్నో ముఖ్యమయిన రైల్వే కేంద్రాలున్నాయి. కీలక స్థానాలనుంచి నాజీలను తరిమి కొట్టారు సోవియట్ వీరులు. ఈ ప్రదేశాలు రెడ్ ఆర్మీ వశమవడమే కాదు అసలు విషయం. ఇలా ఒక్కొక్క ప్రదేశాన్ని పట్టుకోవడంలో, నాజీ సేనలో ఒక్కొక్క భాగం ఇతర భాగాలనుంచి విడబడిపోయేలా ఎత్తులు వేసుకుంటూ ముందుకు సాగిపోతూంది రెడ్ ఆర్మీ. ఇలా విడబడిపోయిన జర్మను సేనలను ఆటుతరువాత, అన్నివైపులనుంచి చుట్టుముట్టి హతమార్చేస్తూంది.

నాజీల గుండెదిగులు

కుర్స్కు నగరాన్ని వశపర్చుకోవడంవల్ల ఖార్కోవ్ రంగానికి, దానికి ఉత్తరానున్న ఓరెల్ రంగానికి సంబంధం లేకుండాపోయింది. బైలొగొరాడ్‌ను వశపరచుకోవడంవల్ల ఇటు దక్షిణంగా ఈ నగరంనుంచి ఖార్కోవ్ మీదికి, అటు ఉత్తరంగా కుర్స్కునుంచి ఓరెల్ మీదికి ఒకేసారి దండెత్తడానికి అవకాశం చిక్కింది. క్రాస్నడార్‌ను స్వాధీనం చేసుకోవడం వల్లతంగా కాకసస్‌లోని సేవలకు మిగిలివున్న ఒక్క ముఖ్య ప్రదేశమూ పోయింది. ఇంకా వాళ్ళచేతిలోనే వున్న నొవొరొసిస్కు ఇంచుమించు వాళ్ళకు నిష్ప్రయోజనమయినట్లే. ఇక రాస్టావ్ ప్రాముఖ్యాన్ని గురించి వేరే చెప్పనక్కర్లేదు. వొరొషిలావ్‌గ్రాడ్ ఒక ప్రధాన పారిశ్రామిక కేంద్రం రాస్టావ్ రంగంలోని సేనలు సముద్రంమీదుగా పడవల మీదనైనా పారిపోవాలేమో అని, అప్పుడే రెడ్ ఆర్మీ పరుగు పరుగున మరియొపోల్ రేవు పట్టణంమీదికి వస్తూంది.

ఇలా అసలు సేవనే హతమార్చేస్తూ రెడ్ ఆర్మీ తనమీద తీస్తున్న దెబ్బలుచూచి, తిరిగి వీటినుంచి కోలుకోగలమా అనే సంశయం నాజీ నాయకులలో నానాటికి పాతుకుపోతూంది. రెడ్ ఆర్మీ విజయయాత్రను ఎంత ఆపడానికి ప్రయత్నించినా, అది ఆగనంటూంది.

భేదో పా యం

సోవియట్ రంగంలో తమ ప్రాణాలిప్పటికే కడెక్కిపోతూంటే, దానికితోడు ఇటు మిత్రరాజ్య పంరంభం నానాటికి హెచ్చుతూంది. ఇదిగో మాకుతాం; అదుగో కాముకో అంటున్నారు. ఇలా అంటున్నారేగాని, అన్నంత పని చేయడానికి అంతకంతకూ ఆలస్యం అవుతూనేవుంది. మొదట 1942 లోనే రెండోరంగం ప్రారంభిస్తారా అన్నంత అట్టహాసం జరిగింది. ఆ తరువాత 1943 అన్నారు. ఇప్పుడు, "ఇంకా గడువు తొమ్మిది నెలలున్నాయిగదా" అన్నట్లు మిత్రరాజ్య నాయకులు మాట్లాడుతున్నారు. ఇది కని పెట్టారు నాజీనాయకులు. వీరిలో సోవియట్‌మీద తీవ్రభావం ఇంకా పూర్తిగా పోలేదని అందనా వేసుకున్నారు. ఇకదీనినే ఆధారంగాతీసుకుని, మిత్రరాజ్యాలలో చీలికలు కలిగించడానికి ఇప్పుడు "బోల్షివిక్ ప్రతికూల" రాగంతో పాడ్డం ప్రారంభించారు.

ప్ర మా ద ం

నాజీల ఈ అంచనా యేంతవరకు ఆధారరహితమో ప్రమాణించడానికి రుజువుచేయవలసిన బాధ్యత ఈనాడు చర్చిల్ - రూజ్‌వెల్టులమీద ఉంది. ప్రజాసామాన్యానికి కనపడుతున్న విషయాలు ఏమిటంటే – యుద్ధ ప్రారంభంలో బ్రిటిష్ ప్రభుత్వం అరెస్టుచేసిన బ్రిటిషు ఫాసిస్టులను, ఈ మధ్య తిరిగి విడిచిపెట్టారు; రెండో రంగంకోసం జరిగే ఆందోళనను ఏదో ఒక సాకు చెప్పి అందిస్తున్నారు అధికారులు; అప్పటికీ ఆందోళన అణగకుండా వుంటే సభలు సమావేశాలు జరిపి కల్లు తుడుస్తున్నారు; చిట్టచివరకు ప్రారంభించిన ఉత్తరాఫ్రికా యుద్ధం ఆరంభంలోనే హంసపాదులతో నిండిపోతూంది, వాటిని సరిదిద్దటానికయినా చక్కని ప్రయత్నం కనబడదు; ఈ కపట నాటకమంతా సహించలేక సోవియట్ నాయకులు అప్పు డప్పుడంటున్న మాటలకు ఏవో వెర్రిమొర్రి సమాధానాలిస్తున్నారు. ఇదంతా గమనిస్తున్న ప్రజలకు ఈనాడు నాజీల "బోల్షివిక్ ప్రతికూల" రాగం వినబడేసరికి అనుమానాలు పుట్టుకువస్తాయి. తప్పవు ఈ అనుమానలను సత్వరం పోగొట్టకపోతే ప్రమాదం తప్పదనే చెప్పాలి. నాయకులు ప్రజావిశ్వాసాన్ని పోగొట్టుకున్న వారవుతారు.

చే స్తు న్న దే మి టి ?

కాని ఈ అనుమానాలను పోగొట్టి, తమ ఉద్దేశాల పట్ల, తమ కార్యక్రమంమీద ప్రజలు విశ్వాసం నిలిపేలా మిత్రమండలి నాయకులు చేస్తున్న కృషి ఏమిటి? ఈనాడు ప్రపంచ ప్రజా పక్షాన్ని కలవరపెడుతున్న సమస్యల్లో ముఖ్యమయినవి రెండోరంగం భారతదేశ. సమస్యలు ప్రపంచ ప్రజాపక్ష విజయం ముఖ్యంగా ఈ రెండింటిమీద ఆధారపడివుందని చెప్పాలి. భారతదేశ సమస్య పరిష్కారం కానిది, ఇటు జపాన్‌మీద అంతిమయుద్ధం జయప్రదంగా జరపడానికి అవకాశం వుండదు. అటు రెండో రంగం ఏర్పరచందే సత్వర విజయం లభించదు.

ఈ రెంటి విషయంలో బ్రిటను, అమెరికా నాయకుల వైఖరి చూద్దాం. యూరపులో నాజీ జర్మనీ పని పట్టిన తరువాత, తమశక్తులనన్నిటినీ కూడబెట్టుకొని, జపానుమీదికి తిరుగుతామని, లోగడ బ్రిటను, అమెరికా నాయకులు ప్రకటించారు. ఆ ప్రకటన జరిగిన తరువాత, ఆస్ట్రేలియా, చైనాలు ఎంతో ఆందోళన వెలిబుచ్చాయి. నాజీ జర్మనీ పని పూర్తి ఆయేవరకు జపాను పని వాయిదావేస్తే, జపాను విపరీతంగా బల పడుతుంది; గోటితోమీటవలసినపని గొడ్డళ్ళకుకూడా కష్టసాధ్యం కావచ్చునని ఆస్ట్రేలియా ప్రధాని కర్టిన్, చైనా నాయకులు, ఎన్నోసార్లు ప్రకటించారు ఆస్ట్రేలియా, చైనాలు మిత్రరాజ్యాలలో ముఖ్యసభ్యులు. ప్రత్యేకంగా పసిఫిక్ రంగంలో చాల ప్రధానమైనవి. మిత్రరాజ్య కార్యక్రమంలో ఏకీభావం వున్నట్లయితే, ఈ రెండు రాజ్యాల అభిప్రాయాలకు విలువవుండక తప్పదు. కాని, మొన్న కామన్సుసభలో ఉపన్యసిస్తూ, చర్చిల్ ప్రధాని మళ్ళీ ఆ పాతపాటనే మరంత గట్టిగా పాడారు. జర్మనీ సమస్య పరిష్కారమయేవరకు, జపానుపైపు తిరగడానికి వీలులేదని ఖల్లగుద్దిచెప్పారు. ఇది కాసబ్లాంకా సమావేశంలో రూజువెల్టూ, తాము, అంతా ఆలోచించుకొని నిశ్చయించుకున్నదని చెప్పారు. ఈలోగా జపానుని ప్రతిఘటిస్తూ వుండడానికి చైనాకు శక్తికొలది సహాయం చేస్తుంటారట.

కాసబ్లాంకా నిర్ణయాలను చియాంగ్ – కై – షేక్ గారితోను, జనరల్ వేవెల్‌గారితోను, చర్చించడానికి రూజ్‌వెల్టు, చర్చిలుల ప్రతినిధులు వచ్చారు. వీరిసంప్రదింపులు ముగిసిన తరువాత, చైనా యుద్ధశాఖమంత్రి, పసిఫిక్ రంగ సర్వసేనాధిపతి జనరల్ మేక్ఆర్థరుగారు, జనరల్ వేవెల్‌గారి ఆహ్వానంమీద ఇండియాకు వచ్చి, యుద్ధ కార్యక్రమం గురించి చర్చించ నిశ్చయించుకున్నారు.

ఉద్దేశమేమిటో ?

ఈ చర్చిలెలా జరిగినప్పటికీ, యూరపు సమస్య పరిష్కారమయేవరకు పసిఫిక్కు సమస్యను వాయిదా వేయడంలో బ్రిటను అమెరికాల ఉద్దేశ్య మేమిటో అగమ్యగోచరంగా వుంది; మిలిటరీరీత్యా, అటు నాజీ జర్మనీమీద యుద్ధంచేస్తూ, ఇటు జపానుమీద యుద్ధం చేయడం అసాధ్యమంటారా, అది నమ్మరానిమాట చైనా, ఇండియా, ఆస్ట్రేలియా దేశాల వస్తు, జన, సంపదను సద్వినియోగం చేసుకోగల్గితే ఇది సాధ్యం కాకపోదు. ఇది జరగాలంటే భారతప్రజల సానుభూతి, సహకారాలు ఈ యుద్ధ నిర్వహణలో పూర్తిగా వుండాలి. "నేను, కాంగ్రెసు ఈ యుద్ధంలో ఫాసిస్టు ప్రతికూల శక్తులకు పూర్తిగా సహకారం చేయడానికే నిశ్చయించాము. ఈ నిశ్చయాన్ని ఆచరణలో పెట్టడానికి నేను జైదులోనుంచి బయటికిరావాలి. నా విడుదల కోసం నేను 21 రోజులు ఉపవాసవ్రతం పూనుతున్నా"నని గాంధీగారు తెలియపరిస్తే, ఇండియా ప్రభుత్వం వారిని ఉపవాస వ్రతానికే వప్పగించింది కాని, విడుదలమాత్రం చేయలేదు. మిత్రమండలి తూర్పురంగంపట్ల అవలంబిస్తున్న వైఖరి ఇలాగుంది. యూరపుసమస్య ఆ తా పూర్తిఅయిన తరువాత సర్వశక్తులతో తూర్పురంగానికివస్తే, ఎవరికోర్కెలకు ఏమాత్రం లొంగకుండా, ఇక్కడ అన్నిటినీ తమయిష్టంవచ్చేలా పరిష్కరించుకోవచ్చుననే గుడ్డిధీమా వీరి సిలాంటి ప్రవర్తనకు ప్రేరేపిస్తున్నదేమో వారికే తెలియాలి.

ఈలోగా జపానువారు పసిఫిక్ రంగంలో ముందు ఘటనలకు సిద్ధపడుతున్నారు. సోలమన్ దీవులలో ఏదో యుద్ధంచేస్తున్నట్లు నటించి, ఇటు గ్వాడాల్కెనార్ దీవిలోని తమ సేవలన్నిటిని చక్కగా కొత్త స్థానాలకు తీసుకుపోయారు. గ్వాడల్కెనార్ అమెరికా వారిచేతికి చిక్కడం మంచిదే కాని. జపానువారు చక్కగా తప్పించుకొని పోవడం అంత మంచిదికాదు.

ఇటుబర్మాలో బ్రిటిష్‌వారి సంరంభం పాము చావనూ చావదు, కర్ర విరగనూవిరగదు అన్నట్లుంది. అక్కడ గుండా యూనాన్ సరిహద్దు దాటిపోయి, చైనా సేనలకు వెనుకనుంచి గట్టిదెబ్బ తీయడానికి జపాను మొండి పట్టుదలతో ప్రయత్నాలు చేస్తూంది. ఇలా అన్నివైపులా జపాను తనస్థితిని బలపరచుకోడానికి కృషి చేస్తూంటే, మిత్రరాజ్య నాయకులు ఈ రంగాన్ని ముందెప్పుడో పరిష్కరించాలనుకోవడంలో అర్థంలేదు.

పోనీ అటు జర్మనుసమస్యనయినా త్వరలో పరిష్కరించే సూచనలున్నాయా అంటే, అవీ కనబడడం లేదు. పరిస్థితులు ఎంత అనుకూలంగా వున్నప్పటికీ, వాటిని సరిగా వినియోగించుకోడానికి ప్రయత్నించకుండా, బ్రిటను అమెరికా నాయకులు వాటికి అంతరాయాలు కలిగించుకొంటున్నారు.

మాటకు ట్యునీషియా యుద్ధం పూర్తి అవుతేనే గాని యూరప్‌ఖండంలో రెండోరంగానికి వీలుండదని చర్చిల్ రూజువెల్టులు మొన్న ప్రకటించారు. ఈ ప్రకటనలో అర్థం ఏమాత్రం లేదు. ట్యునీషియాలో రాజకీయపరిస్థితులు ఎంత అసహ్యంగా ఉండాలో అంత అసహ్యంగాను వున్నాయి. కాని, యూరపు ఖండంలో ఎటుచూచినా నాజీలమీద అసంతృప్తి. సోవియట్ యూనియను తదితర ప్రజాశక్తులపట్ల సానుభూతి, సహకారాభిలాష, నానాటికి హెచ్చు పెరుగుతున్నాయి. ప్రజలలోని ఈ చైతన్యాన్ని గుర్తించి ఫిన్లాండు, రుమేనియా, మొదలయిన కొన్ని రాజ్యాల ప్రభుత్వాలు మిత్రరాజ్యాలతో ప్రత్యేక సంధి కుదుర్చుకోడానికి తహతహలాడుతున్నట్లు వదంతులు వ్యాపిస్తున్నాయి. అన్నిటికన్న ముఖ్యం జర్మనీలోనే అశాంతి. అసంతృప్తి వ్యాపించడానికి తగిన అవకాశాలేర్పడుతున్నాయి. తమ ప్రజల్ని అబద్ధ విజయాలతో మోసపుచ్చి వుంచలేమని గ్రహించి, నాజీ నాయకులు రష్యారంగంలోని అపజయాలను ప్రజల ఎదుట ఒకవిధంగా ఒప్పేసుకుంటున్నారు.

ఇక యుద్ధరంగంలోనా: మొదటే చెప్పినట్లు, అనేక ముఖ్య ప్రదేశాలు రెడ్ ఆర్మీ స్వాధీనమయిపోయాయి. కడపటి వార్తలనుబట్టిచూస్తే ఖార్కొవ్‌నగరానికి పది, పన్నెండు మైళ్లదూరంలోనే ఎర్రసేనలున్నాయని తెలుస్తూంది. నాజీసేనలు నగరాన్ని విడిచి పారిపోతున్నట్లు కూడా వార్తలు తెలవుతున్నాయి రేపో, మాపో ఈ నగరం సోవియట్ సేనల వశమవక తప్పదు. లక్షల కొలది నాజీసేన హతమయిపోతూంది. సోవియట్ యూనియన్ అధ్యక్షుడు కామ్రేడ్ కాలినిన్ అన్నట్లు: "ఇంకా విశాలమైన భూభాగం నాజీలచేతిలో వున్నప్పటికీ; నిజానికి 1918 లో జర్మనీ ఎలాంటి స్థితిలో వుండెనో ఈనాడుకూడా అలాంటి స్థితిలోనే ఉంది."

అయినా ఇదంతా బ్రిటను, అమెరికా నాయకుల కళ్లకు కనపడుటలేదు. వాళ్ళకు కనుపిస్తున్నదంతా ట్యునీషియా, జనరల్ జీరోలు మాత్రమే కనిపిస్తుంది. ట్యునీషియా యుద్ధం ముగిస్తేనేగాని రెండో రంగానికి అవకాశం లేదట. పోనీ, ట్యునీషియా యుద్ధమయినా వేగిరం ముగిసే సూచనలు కనబడుతున్నాయా అంటే, అదీలేదు. రోమెల్ తన ప్రధాన సేనలన్నింటినీ చెక్కుచెదరకుండా వెనక్కుతెచ్చి, దక్షిణ ట్యునీషియాలో బలమయిన వ్యూహాన్నిపన్ని కూర్చున్నాడు. ఇక ఇక్కడ ఘోరయుద్ధం జరుగుతుంది, చూతాం అంటున్నాడు యునైటెడ్ స్టేట్సు యుద్ధశాఖ మంత్రి. ట్యునీషియాలో అంతా అమెరికావారిదే నాయకత్వం అయినది. లిబియానుంచి విజయయాత్ర సాగిస్తూ వెళ్ళిన ఎనిమిదవ సేనకు, ఇదివరకే అక్కడున్న సేనలకు జనరల్ ఐసన్‌హోవర (అమెరికన్) సర్వసేనాధిపతి, జనరల్ అలెగ్జాండర్ (బ్రిటిష్) ఉపసేనాధిపతిగా ఇప్పుడు నియామకం జరిగింది. అతనిదే అధిపత్యం అంటే జనరల్ జీరోగారు చక్కగా తిష్ట వేశారన్నమాటే. జనరల్ జీరో పక్షానికి, జనరల్ డీగాల్ పక్షానికి గల వ్యత్యాసం గతవారం స్పష్టపరిచాం. ఇలా సాగుతూంది ఇంతవరకు బ్రిటన్ అమెరికా నాయకుల ధోరణి. ఈపోకడ ఇంకా సాగినట్లయితే కలిగే నష్టాలను ప్రజలు గుర్తించాలి. వక్రమ కార్యాచరణకు వీరిని ప్రజలే మరలించాలి. బ్రిటను అమెరికాలలో ఇలా తప్పక జరుగుతుందని ఆశ.

15-2-43

— కామ్రేడ్ తాపీ మోహన్‌రావ్

గాంధీజీ ఉపవాసం ★ కామ్రేడ్ జోషి స్టేటుమెంటు

78 ఏండ్ల వృద్ధుడైన గాంధీజీ ఉపవాసం భారతీయులందరినీ ఆందోళన పరుస్తుంది. గాంధీజీ అసంభవమైన కోర్కెలేమీ కోరలేదు. పరిష్కార మార్గాన్ని చూపించారు. విధ్వంసక చర్యలతో కాంగ్రెసుకు సంబంధం లేదనీ, ఆగష్టు తీర్మానంయొక్క ఫాసిస్టు వ్యతిరేకతనూ స్పష్టపరచారు. కాంగ్రెసుసరాజీకి సిద్ధంగా వున్న సమయంలో ప్రభుత్వం దెబ్బకొట్టిందని ప్రపంచానికి వెల్లడించారు. దేశంలోవున్న కరువు ప్రమాదాన్ని, దేశరక్షణ అవసరాలను గుర్తించిన ఏ ప్రభుత్వమైనా గాంధీజీ ప్రకటనకు సంతోషాన్ని వెల్లడించేది. విడుదలచేసి వర్కింగుకమిటీతో సంప్రదించడానికి అవకాశమిచ్చేది. కాని ఇండియా ప్రభుత్వం నిరాకరించింది. అధికారం వదలుకో యిష్టంలేక ప్రతిష్ఠంభన కొనసాగించడమే దాని పాలసీ అని తేటతెల్లమవుతుంది.

ఫాసిస్టులకు సాయపడేదిగానూ, సత్వరవిజయానికి ఆటంకంగానూ వున్న సర్వనాశన కరమైన ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా ప్రపంచ ప్రజానీకానికి గాంధీజీ అప్పీలు చేసారు. బ్రిటను, అమెరికా ప్రజలు యిదివరకే ప్రభుత్వ సంకుచిత పాలసీని బట్టబయలు చేస్తున్నారు. నేడు భారతజాతీయనాయకుడు మరల మిత్రరాజ్యాలతో చేతులు కలపడమే కాంగ్రెసు పాలసీఅని స్పష్టపరచాడు. కాబట్టి బ్రిటను, అమెరికాలలో వున్న స్వాతంత్ర్య కాంక్షితులు గాంధీజీని విడుదలచేసి ప్రతిష్ఠంభన తొలగించాలని బ్రిటిషుప్రభుత్వాన్ని ఒత్తిడి చేయాలి. ప్రపంచ స్వాతంత్ర్యానికి అవరోధం కల్గించడానికి నిరంకుశ భారత ప్రభుత్వాధికారులకు అవకాశం యివ్వరాదు.

అమెరీ అందుకో అనేకసార్లు రాజీ సూచన భారతీయులనుంచే రావాలనిచెప్పారు. కాని ఇపుడువచ్చిన అవకాశాన్ని లిన్‌లిత్‌గో ప్రభువు త్రోసివేస్తున్నాడు. కాని భారత రాజకీయపార్టీలు ఏకకంఠంతో ఐక్యతకొరకు దేశరక్షణకొరకు, ప్రజలకు అన్నం, స్వాతంత్ర్యం కొరకు మహాత్ముని విడుదలకోరితే, విజయం సంపాదించగలవు. గత 25 ఏండ్లుగా భారతజాతీయోద్యమ నాయకుడయిన గాంధీజీ విడుదలకొరకు భారత ప్రజానీకమంతా ఏకంగావాలి!

Published by Katragadda Rajagopala Rao, and Printed by The Popular Printers, Governorpet - Bezwada.

END OF ISSUE